విలేఖరులు కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394
సంప్రదించగలరు ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 215 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | మంగళవారం 3 సెప్టెంబర్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 215 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 3 TUESDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00

# అధికారులపై చంద్రబాబు ఆగ్రహం



అమరావతి: విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన అనంతరం సీఎం చంద్రబాబు అధికారులతో సమీక్షించారు. సహాయక చర్యల్లో కొందరు అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.గత ప్రభుత్వంలో ఉన్న అలసత్వం వదిలించుకోకుంటే సహించేది లేదంటూ హెచ్చరించారు. సహాయక చర్యల విషయంలో ఇప్పటికీ కొందరు అధికారులు నిర్లక్ష్యం వీడలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల పనితీరు ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా నడుచుకోవాలన్నారు. స్వయంగా తానే రంగంలోకి దిగినా మొద్దునిద్ర వీడకపోతే ఎలా అంటూ క్లాస్ పీకారు. అనుకున్న స్థాయిలో ఆహారం తెప్పించగలిగినా పంపిణీ విషయంలో జాప్యంపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు.బుడమేరు ముంపు ప్రాంతాల్లో డ్యూటీలో ఉన్న కొందరు ఉన్నతాధికారుల కారణంగా ఆహారం పంపిణీలో జాప్యం జరిగిందని ఓ మంత్రి సీఎం దృష్టికి తీసుకొచ్చారు. నాడు జగన్ భక్త అధికారులుగా ముద్రపడి, వైకాపాతో అంటకాగిన కొందరు అధికారులు డ్యూటీలో ఉన్న చోట ఈ సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. పంపిణీ సక్రమంగా, వేగంగా జరగకుండా ఉద్దేశపూర్వకంగానే ఆ అధికారులు వ్యవహరిస్తున్న విషయాన్ని గుర్తించినట్లు మంత్రి సీఎంతో అన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో స్వయంగా తన పరిశీలనకు వచ్చిన అంశాలను రాసుకొని వచ్చి మరీ వివరించారు. వీఆర్‌లో ఉండి వరద బాధిత ప్రాంతాల్లో విధులు నిర్వహించేందుకు డీఎస్పీ నుంచి డీఐజీ స్థాయి అధికారులు కొందరు వచ్చారనీ.. ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలనే ఉద్దేశంతో వారు సహాయ చర్యలను నిర్లక్ష్యం చేస్తూ ఆటంకాలు కల్పిస్తున్నారని సీఎం సమీక్షలో చర్చ జరిగినట్లు సమాచారం. వివిధ వ్యవహారాల్లో ఆరోపణలతో ప్రస్తుతం వీఆర్‌లో ఉన్న కొల్లి రఘురామిరెడ్డి, విజయారావు, రఘువీరా రెడ్డి, శ్రీకాంత్, సత్యానంద్, గోపాలకృష్ణ వంటి కొందరు అధికారులకు అక్కడ డ్యూటీలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. మంత్రి చెప్పిన సమాచారాన్ని తీవ్రంగా పరిగణించిన సీఎం.. ఆయా అధికారులు డ్యూటీలో ఉన్న ప్రాంతంలో ఆహారం పంపిణీలో నెలకొన్న జాప్యంపై నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు తెలుస్తోంది.అయితే, వీఆర్‌లో ఉన్న ఆ అధికారులను బందోబస్తులో భాగంగా అక్కడ విధుల్లో నియమించినట్లు ఉన్నతాధికారులు సీఎంకు తెలిపారు. పని చేయడం ఇష్టం లేకపోతే ఉద్యోగాలు వదిలేసి ఇంటికి వెళ్లాలని.. ప్రజలు బాధల్లో ఉన్న సమయంలో ఇలాంటి పోకడలను సహించేది లేదని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా తేల్చి చెప్పారు. ఆహార పంపిణీలో మరింత సమన్వయంతో పనిచేయాలన్నారు. సాయంత్రంలోగా పొరుగు జిల్లాల అధికారులతో మాట్లాడి మరో 3 లక్షల ఆహార ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లు తెప్పించాలని ఈ సందర్భంగా అధికారులకు సీఎం సూచించారు. వరద బాధితుల సహాయ చర్యలను పర్యవేక్షించేందుకు వార్డుకు ఒక సీనియర్ అధికారికి బాధ్యతలు అప్పగించారు. వరద బాధితులకు పండ్లు అందజేసే విషయంలో ఉన్న అన్ని అవకాశాలనూ పరిశీలించాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి పండ్లు తెప్పిస్తున్నట్లు సీఎంకు అధికారులు తెలిపారు.

## విజయవాడలో వరదలు.. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి నారా లోకేశ్ పర్యవేక్షణ



అమరావతి: విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మంత్రి నారా లోకేశ్ తాజా పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు.వరద అంచనా, బోట్ ఆపరేషన్, ఆహారం, తాగునీరు పంపిణీ, విద్యుత్ సరఫరాపై అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం 109 బోట్ల ద్వారా ఆహారం, తాగునీటి సరఫరాతో పాటు బాధితుల తరలింపు కొనసాగుతోంది.వరద ప్రభావిత ప్రాంతాలైన సింగ్‌నగర్, రామలింగేశ్వర నగర్ తదితర ముంపు ప్రాంతాల నుంచి 15వేలకు పైగా నిరాశ్రయులను తరలించారు. భారీ వరద కారణంగా పనిచేయకుండా నిలిచిపోయిన సెల్ టవర్స్ సిగ్నల్స్‌ను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టారు. విజయవాడలోని 49 ప్రాంతాల్లో 1,39,815 ఇళ్లకు నిలిచిపోయిన విద్యుత్ పునరుద్ధరణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నారు. ఈ సహాయక చర్యలకు సంబంధించి వివిధ ప్రభుత్వ విభాగాధిపతులకు బాధ్యతలు అప్పగించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని లోకేశ్ సమీక్షిస్తున్నారు. డ్రోన్ల సహకారంతో వరద ముంపు ప్రాంతాల్లో సమస్యలను గుర్తిస్తూ ఆదేశాలు ఇస్తున్నారు.

## వరద పరిస్థితి కలచివేస్తోంది..

### తెలుగు రాష్ట్రాలకు వెంకయ్యనాయుడు విరాళం



హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో వరద పరిస్థితులు తనను తీవ్రంగా కలచివేశాయని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేసి ఇక్కడి పరిస్థితులను వివరించినట్లు తెలిపారు.తెలుగు రాష్ట్రాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలతో ఇప్పటికే మాట్లాడినట్లు ప్రధాని తనతో అన్నారని, సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు తెలిపారు. ఏపీ, తెలంగాణ సీఎంల సహాయ నిధికి చెరో రూ. 5లక్షల చొప్పున విరాళాన్ని ప్రకటించారు. తన కుమారుడు, కుమార్తె విడివిడిగా చెరో రూ. 2. 5లక్షల చొప్పున అందజేశారని ఆయన వెల్లడించారు.

## ఎలాంటి ప్రాణహాని జరగడానికి వీలేదు



రాయల్ జర్నలిజం (బాపట్ల ) సెప్టెంబర్ 2 : ఎలాంటి ప్రాణహాని జరగడానికి వీలులేదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. కొల్లూరు మండలంలోని కొల్లూరు లాక్ వద్దకు మంత్రి సోమవారం చేరుకున్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, ఎస్పీ తుషార్ దూడి, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనంద్ బాబు, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కొల్లూరు లాక్ ల వద్దకు చేరుకుని వరద పరిస్థితిని పరిశీలించారు. కృష్ణానది వరద ఉధృతి పెరుగుతుండడంతో ఎన్ని గ్రామాలు జలదిగ్బంధంలోకి వెళ్లాయనే అంశాలపై అధికారులతో చర్చించారు. జల వనరుల శాఖ, డ్రైనేజీ ఇంజినీర్ల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కృష్ణా నది పరివాహక ప్రాంతాలకు సంబంధించిన మ్యాప్ లను పరిశీలించారు. వరద నీరు పెరుగుతుండడంతో ముందుగా జిల్లా కలెక్టర్, ఎస్పీ లు డ్రోన్ ఎగురవేసి వరద పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. తదుపరి లాక్ ల వద్ద నుంచి నిత్యవసర వస్తువులు తరలిస్తున్న బోట్లను పరిశీలించారు. అనంతరం మీడియాతోను మాట్లాడారు. వరద ముంపు గ్రామాల వద్దనే జిల్లా యంత్రాంగం ఉండి సహాయక చర్యలు చేపట్టిందని మంత్రి రవికుమార్ చెప్పారు. ఎలాంటి ప్రాణహాని జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉదయం 11 గంటల సమయానికి 11.50 క్యూసెక్కుల నీరు వస్తున్నందున 20 ఆవాస ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయన్నారు. ఎలాంటి ప్రమాదం కలవకుండా చూడాలని అధికారులను ఆదేశించామన్నారు. రెండు విద్యుత్ సబ్ స్టేషన్లు పూర్తిగా నీట మునగడంతో విద్యుత్ నిలిచిపోయిందన్నారు. జలదిగ్బంధంలో ఉన్న గ్రామాల ప్రజల కొరకు జనరేటర్లు ఏర్పాటు చేశామన్నారు. 2009వ సంవత్సరంలో 10 లక్షల క్యూసెక్కుల వరద నీరు విడుదలతో అపార నష్టం వాటిల్లిందన్నారు. ప్రస్తుతం అంతకంటే అధికంగా వరద నీరు వస్తుందన్నారు. కరకట్టలు బలోపేతం లేక ఇలాంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. గత ఐదేళ్లుగా నిర్లక్ష్యానికి వాగులు గురవడంతో పూడికతీత లేక పొలాల్లోకి వరద నీరు చేరుతుందన్నారు. వేలాది ఎకరాలలోకి వరద నీరు చేరి ప్రతి ఏటా రైతులు నష్టపోతున్నారని చెప్పారు. వరద తగ్గిన తదుపరి పంటల నష్టం అంచనాలపై సర్వే నిర్వహిస్తామని చెప్పారు రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ముంపు గ్రామాలలోని బాధితులను కంటికి రెప్పలా చూసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. 15 గ్రామాలలోని 20 ఆవాస ప్రాంతాలలో 7,134 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయన్నారు. వృద్ధులు, గర్భిణులు, చిన్నారులు, బాలింతలు ఐదువేల మందిని పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు. గ్రామాలు జలదిగ్బంధంలో ఉండడంతో 12,943 మంది లంక గ్రామాలలోనే సురక్షితంగా ఉన్నారన్నారు. **(మిగతా 4వ పేజీలో)**

## ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాలపై జీఎస్టీ తగ్గించాలి



దిల్లీ: ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాలపై జీఎస్టీ తగ్గించాల్సిన అవసరం ఉందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ సూచించారు. ఈ తరహా వాహనాలపై జీఎస్టీని 12 శాతానికి పరిమితం చేయాలన్నారు.జీఎస్టీ తగ్గించడంలో రాష్ట్రాల ఆర్థిక మంత్రుల పాత్ర కీలకమని వ్యాఖ్యానించారు. బయో ఎనర్జీ అండ్ టెక్ ఎక్స్‌పోలో ఆయన మాట్లాడారు. శిలాజ ఇంధనాల వినియోగం తగ్గించి.. బయో ఫ్యూయల్ వాడకాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.ఒకటి కంటే ఎక్కువ ఇంధన రకాలతో నడిస్తే వాటిని ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాలు అంటారు. సాధారణంగా పెట్రోల్ం ఇథనాల్, మిథనాల్‌తో వంటి ఇంధనాలతో వీటిని నడపొచ్చు. అయితే, ఈ తరహా వాహనాలపై జీఎస్టీ తగ్గించాలంటే రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సాయం ముఖ్యమన్నారు. ఇదే విషయమై గతంలో యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను కోరినట్లు చెప్పారు. ఇటీవల మహారాష్ట్ర ఆర్థిక మంత్రి అజిత్ పవార్‌తోనూ ఇదే విషయమై మాట్లాడానని చెప్పారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో నిర్వహించే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశం గురించి లేవనెత్తాలని సూచించినట్లు చెప్పారు.ఏటా మన దేశం రూ.22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటోందని గడ్కరీ అన్నారు. ఈ ఇంధన వాడకం అనేది పర్యావరణంపైనే కాకుండా ప్రభుత్వ ఖజానాపైనా భారం పడుతోందన్నారు. అందుకే శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించి.. బయో ఫ్యూయల్‌ను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. దీనివల్ల అటు వ్యవసాయ రంగానికీ మేలు చేకూర్చినట్లవుతుందన్నారు.

## కృష్ణానదిలో ఇంత వరదనీరు ఎప్పుడూ చూడలేదు: మంత్రి నిమ్మల



విజయవాడ: కృష్ణా నదిలో ఇంత వరదనీరు ఎప్పుడూ చూడలేదని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. 1998, 2009 కంటే ఎక్కువగా ఇప్పుడు వరద నీరు వచ్చిందని చెప్పారు.విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వరద ప్రాంతాల్లో సమర్థంగా సహాయ చర్యలు అందిస్తున్నట్లు చెప్పారు. సీఎం స్వయంగా వరద ప్రాంతాల్లోనే ఉండి పర్యవేక్షిస్తున్నారన్నారు."బుడమేరుకు గండ్లు.. గత ప్రభుత్వ పాలనా వైఫల్యం. ఐదేళ్లుగా బుడమేరులో లైనింగ్, ఎక్స్‌టెన్షన్ పనులు చేయలేదు. కన్నయ్య నాయుడుని ప్రకాశం బ్యారేజీ వద్దకు తీసుకెళ్తున్నాం. అక్కడ అడ్డుకున్న పడవలను తీసేందుకు చర్యలు తీసుకుంటాం. సంక్షోభ సమయాల్లో ఎలా పనిచేయాలో చంద్రబాబుకు తెలుసు. వైకాపా నేతల విమర్శలను పట్టించుకోం"అని మంత్రి నిమ్మల తెలిపారు.

## షరతులు, నిబంధనలు అడ్డురాకూడదని సీఎం ఆదేశించారు: మంత్రి పయ్యావుల



విజయవాడ: వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎలాంటి పరిమితులు లేకుండా ప్రజల అవసరాలు తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఏపీ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు.విజయవాడలో సీఎం చంద్రబాబు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని మొత్తం ఇక్కడే ఉంచి పర్యవేక్షిస్తున్నారన్నారు. ఒక మంత్రికి రెండు డివిజన్లు చొప్పున సమన్వయ బాధ్యతలు అప్పగించారని తెలిపారు. విజయవాడలో పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడారు. జిల్లా కలెక్టరేట్‌లో మంత్రి లోకేశ్ ఉండి సమన్వయం చేస్తున్నారన్నారు.' 'ఊహించనిస్థాయిలో వరద వచ్చింది. గత ఐదేళ్లలో కాలువల్లో పూడికలు తీయకపోవడం, నదిలో కలిసే మార్గాలన్నీ మూసుకుపోయినా నిర్లక్ష్యంగా ఉండటంతో ఈ పరిస్థితి వచ్చింది. వరద ఉధృతి తగ్గించే లక్ష్యంతో పనిచేస్తున్నాం. బాధితులకు సంబంధించిన ఆహార సరఫరా, సహాయ, పునరావాస కార్యక్రమాలకు షరతులు, నిబంధనలు అడ్డురాకూడదని అధికారులను సీఎం ఆదేశించారు. కేంద్ర హోంమంత్రితోనూ ఆయన మాట్లాడారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్‌తో సమన్వయం చేస్తున్నారు. ప్రభుత్వం తమ బాధ్యతను మించి పనిచేసే లక్ష్యంతో ముందుకెళ్తోంది" అని పయ్యావుల కేశవ్ అన్నారు.

## సహాయ చర్యలలో నిమగ్నమైన జిల్లా పోలీసులు, ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలు



రాయల్ జర్నలిజం (బాపట్ల ) సెప్టెంబర్ 2 : ప్రజలు అధైర్య పడవద్దని, సహాయం అందించడానికి పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ తుషార్ దూడి ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు. కృష్ణానది ఉధృతంగా ప్రవహిస్తున్నడంతో అరవింద వారది సమీపంలో కృష్ణానది కట్టకు గండిపడటంతో కొల్లూరు, భట్టిప్రోలు మండలాలలోని గ్రామాలు వరద ముంపునకు గురైనాయి. నిన్నటి నుండి ఎస్పీ కొల్లూరు లోనే ఉంటూ ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నారు. సోమవారం పెనుమూడి వారధి, ధోనేపూడి గ్రామం, చుట్టుపక్కల లోతట్టు ప్రాంతాలలోని పరిస్థితులను



పరిశీలించారు. కొల్లూరు లాకులు ప్రాంతం వద్ద ఉండి డ్రోన్ సహాయంతో అనుక్షణం పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. ప్రజలను త్వరితగతిన పునరావాస కేంద్రాలకు తరలించాలని, **(మిగతా 4వ పేజీలో)**

# ఎడిటోరియల్

## అంతరిక్షంలో పైపైకి...

అంతరిక్ష రంగంలో మన శాస్త్రవేత్తలు సాధిస్తున్న విజయపరంపర వాణిజ్యపరంగా కాసుల వర్షం కురిపించటం కొత్తేం కాదు. అంతరిక్షంలో మనకన్నా చాలాముందే అనేక విజయాలు నమోదు చేసుకున్న దేశాలకు సైతం ఈ విషయంలో మన ఇస్రో సంస్థ దీటుగా నిలిచిన వైనం కూడా పాత కథే.మరోసారి దీన్ని అంతర్జాతీయ అంతరిక్ష సలహా సంస్థ నోవాస్పేస్ నివేదిక ధ్రువపరిచింది. గత పదేళ్లలో అంతరిక్ష రంగంలో భారత్ కొచ్చిన ఆదాయం 6,300 కోట్ల డాలర్లని నివేదిక తెలిపింది.అంటే మన జీడీపీ వృద్ధిలో ఇస్రో పాత్ర ఎనలేనిదన్న మాట. ఈ రంగం నానాటికీ విస్తరిస్తోంది. అవసరాలు పెరుగుతున్న కారణంగా అవకాశాలు కూడా ఊహకందని రీతిలో విస్తరిస్తున్నాయి. మన అంతరిక్ష రంగంలో ప్రత్యక్షంగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో 96,000 మంది సిబ్బంది పనిచేస్తుండగా... మొత్తంగా లక్షలాదిమంది ఉపాధి పొందుతున్నారు. రానున్న కాలంలో ప్రైవేటు రంగ పెట్టు బడులు మరింతగా పెరిగే అవకాశాలున్నాయన్న అంచనాలను గమనిస్తే ముందు ఉద్యోగావ కాశాలు ఏ స్థాయిలో ఉండబోతున్నాయో ఊహించవచ్చు.అంతరిక్ష రంగంలో ప్రైవేటు పెట్టుబడు లను పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిరుడు నిర్ణయించింది. పర్యవసానంగా 2020లో 54 స్టార్టప్‌లుండగా ఇప్పుడవి 200కు చేరుకున్నాయి. మన దేశం మాత్రమే కాదు... లాభదాయకమని తేలడంతో పలు దేశాలు సైతం అంతరిక్ష రంగ పెట్టుబడులపై శ్రద్ధ పెడుతున్నాయి. ఆ రంగాన్ని విస్తరించ టానికి కృషి చేస్తున్నాయి. వచ్చే పదేళ్లలో ప్రపంచ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ 18 లక్షల కోట్ల డాలర్లకు చేరవచ్చని ఆమధ్య వరల్డ్ ఎకనామిక్ ఫోరం లెక్కేసింది. పెట్టుబడుల రీత్యా మన అంతరిక్ష రంగం ప్రస్తుతం ఎనిమిదో స్థానంలో ఉంది.అంతిమంగా అతి పెద్ద విజయం సాధించటానికి ముందు తప్పులు దొర్లటం అతి సహజమనీ, ఏ విజయానికైనా ఇలాంటి చరిత్రే ఉంటుందనీ ప్రముఖ అణు శాస్త్రవేత్త నీల్స్ బోర్ ఎప్పుడో చెప్పారు. మన అంతరిక్ష రంగం కూడా ఎన్నో ఆటుపోట్లు చవిచూసింది. 1975లో ఆర్యభట్ట ఉప గ్రహ ప్రయోగం తర్వాత మన అంతరిక్ష కార్యక్రమం పట్టాలెక్కడానికి పదేళ్లు పట్టిందంటే ఆశ్చర్యం కలుగుతుంది. ఏ సమస్య అయినా అత్యంత క్లిష్టమైనదని చెప్పడానికి రాకెట్ సైన్స్‌తో పోలుస్తుంటారు. ఒక రాకెట్ అంతరిక్షంలోకి దూసుకుపోవాలన్నా, నిర్దిష్ట కక్ష్యలో ఉపగ్రహాన్ని ఉంచాలన్నా ఎన్నో సూక్ష్మ అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి.సాంకేతికంగా రాకెట్‌లోని వ్యవస్థలూ, ఉప వ్యవస్థలూ ఒకదానితో ఒకటి సమన్వయం చేసుకోవాలి. చిన్న లోపమైనా చోటుచేసుకోకూడదు. ఒక ఉపగ్రహాన్ని పంపటానికే ఇంత సంక్లిష్ట ప్రక్రియ అవసరం కాగా, ఒకేసారి బహుళ ఉపగ్రహాలను ప్రయోగించటం అంటే మాటలు కాదు. ఇస్రో ఇలాంటి విన్యాసాలను అవలీలగా పూర్తి చేయగలిగిందంటే దాని వెనకున్న దశాబ్దాల కృషి సామాన్యమైనది కాదు.పైగా అగ్రరాజ్యాలు ఉపగ్రహాలనుపంపటానికి వసూలు చేసే సొమ్ముతో పోలిస్తే ఇస్రో ధర ఎంతో చవక. అందువల్లే అనేక దేశాలు తమ ఉపగ్రహాల ప్రయోగానికి ఇస్రోను ఎన్నుకుంటున్నాయి. వేరే అంతరిక్ష ప్రయోగ సంస్థలతో పోలిస్తే ఇస్రో చేసే వ్యయం అతి తక్కువ. మన దేశం గత దశాబ్దంలో 1,300 కోట్ల డాలర్లు వ్యయం చేయగా 6,300 కోట్ల డాలర్ల ఆదాయం రావటం ఇందుకే. 2014లో ఈ ఆదాయం కేవలం 3,800 కోట్ల డాలర్లని గుర్తుపెట్టుకుంటే మనవాళ్లు సాధించిన ఘనతేమిటో అర్థమవుతుంది.అంతరిక్ష పరిజ్ఞానం మన నిత్య జీవితంతో అనేక రకాలుగా పెనవేసుకుపోయింది. టెలికాంరంగం ప్రస్తుతం 6జీ వైపుగా అడుగులేస్తున్నదంటే అది మన ఉపగ్రహాల సమర్థత వల్లనే. రిసోర్స్ శాట్, కార్టోశాట్ వంటివి పంట భూమి స్వభావం, మట్టిలో తేమ శాతం, పంటల తీరుతెన్నులు తది తర అంశాల్లో ఎప్పటికప్పుడు రైతుకు అవసరమైన సమాచారాన్ని అందిస్తున్నాయి. వారు తగిన ప్రణాళికలు రూపొందించుకునేందుకు, సరైన నిర్ణయాలు తీసుకునేందుకు తోడ్పడి సాగు దిగుబడిని పెంచటానికి దోహదం చేస్తున్నాయి.ప్రకృతి వైపరీత్యాల సమయంలో అప్రమత్తం చేయటానికి, ఏదైనా అనుకోని దుర్ఘటన సంభవిస్తే తక్షణం సహాయ సిబ్బంది రంగంలోకి దిగటానికి ఉపగ్రహాలు సమాచారమిస్తున్నాయి. నిత్యం దేశంలో 8 లక్షలమంది మత్స్యకారులు ఈ ఉపగ్రహాలు అందించే సమాచారంతో లబ్ధి పొందుతున్నారు. పట్టణప్రాంత ప్రణాళికలకూ, మౌలిక సదుపాయాల పర్య వేక్షణకూ ఇస్రో పంపిన ఉపగ్రహాల సమాచారం ఉపయోగపడుతోంది. ఇస్రో అంతరిక్ష రంగ కార్య కలాపాలను రానున్నకాలంలో మరింత విస్తృతం చేయదల్చుకుంది.ప్రపంచ అంతరిక్ష రంగ ఆర్థిక వ్యవస్థలో ఇస్రో వాటా ప్రస్తుతం 2 శాతం. దీన్ని 2034 నాటికి 10 శాతానికి పెంచాలన్నది ఇస్రో లక్ష్యం. అంతరిక్ష సాంకేతికతల్లో స్వావలంబన సాధించే దిశగా ఇప్పటికే అనేక చర్యలకు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం ఉపగ్రహాలకు అవసరమైన హార్డ్‌వేర్ కోసం విదేశాలపై ఆధారపడవలసి వస్తున్నది. ఆ విషయంలో సాగుతున్న పరిశోధన, అభివృద్ధి పర్యవసానంగా ఇప్పటికే ఎన్నో కొత్త సాంకేతికతలు అందుబాటులోకొచ్చాయి.అయితే అంతరిక్షంలో ఆధిపత్యాన్ని సాధించి అందరినీ శాసించేందుకు ఇప్పటికే అమెరికా తన ప్రయత్నాలు తాను చేస్తోంది. తనకు అనుకూలంగా అంతర్జాతీయ అంతరిక్ష న్యాయనిబంధనలు రూపొందేలా పావులు కదుపుతోంది. కనుక మనం అప్రమత్తంగా ఉండటం, అందుకు తగిన వ్యూహ రచన చేయటం ముఖ్యం. ఇస్రో ఏర్పడిన ఈ అర్ధ శతాబ్దపు కాలంలో ఆ సంస్థ చేసిన కృషి అసాధా రణమైనదీ, అనుపమానమైనదీ. దాన్ని మరింత విస్తృతపరుచుకుంటేనే గగనవీధుల్లో విజయపరంపర నిరంతరం సాగుతుంది.

# విద్యార్థినిలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు



రాయల్ జర్నలిజం (లక్కిరెడ్డిపల్లె,) సెప్టెంబర్ 2:-విద్యార్థినిలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొని తీవ్రంగా శిక్షించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.లక్కిరెడ్డిపల్లె మండలంలోని బాలయోగి గురుకుల పాఠశాలలో ఐదో తరగతి,చదువుతున్న విద్యార్థిని లైంగిక వేధింపులకు గురి కావడంతో బాలయోగి గురుకుల పాఠశాలను సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ. విద్యార్థినిలపై లైంగిక వేధింపులకు పాల్పడడం క్షమించరాని నేరమని లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకొని తీవ్రంగా శిక్షించాలని పోలీస్ అధికారులకు,సూచించారు. రాష్ట్రంలో ఎక్కడైనా విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లయితే బాధితులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా లైంగిక వేధింపులకు గురైన విద్యార్థినికి మంత్రివర్యులు ప్రభుత్వం తరఫున, తన సొంత డబ్బు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థిని చదువుకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సెప్టెంబర్ 01,వ తేదీ ఆదివారం సాయంత్రం జరిగిన ఈ సంఘటన ఇంతవరకు తమ దృష్టికి రాలేదని ఇలాంటి సంఘటనలు తిరిగి పునరావృతమైతే గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరిని సస్పెండ్ చేసి ఇంటికి పంపడం జరుగుతుందన్నారు. లైంగిక వేధింపులకు పాల్పడిన ప్రిన్సిపల్ భర్త ను లక్కిరెడ్డిపల్లె పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు



(రామసముద్రం) సెప్టెంబర్ 2 రాయల్ జర్నలిజం: రామసముద్రం మండల కేంద్రంలో స్వర్గీయ మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 15 వర్ధంతి వేడుకలు ఘనంగా వైసీపీ మండల నాయకులు నిర్వహించారు.రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన మండల నాయకులు.భాస్కర్ గౌడ్, రమణారెడ్డి మాట్లాడుతూ కోట్లాది తెలుగు ప్రజలు నమ్మకం తెలుగు నేలపై రాజశేఖర్ రెడ్డి చెరిగిపోనిజ్ఞాపకం ప్రజా సంక్షేమమే స్వేశగా ముందుకు సాగారు మహా నేత వై ఎస్ రాజశేఖర్ రెడ్డి తెలుగు ధనం ఉట్టి పడే రూపంతో చెరగని చిరునవ్వుతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు.108.104 సృష్టి కర్త, రైతులకు ఉచిత కరెంట్, విద్యార్థులకు ఫీజు రియాంబర్స్ మింట్ ఆరోగ్య శ్రీ ప్రదాత జలయజ్ఞం ద్వారా పోలవరం ప్రాజెక్టు వృద్ధులకు పెన్షన్ పెంపు జననేత రాజన్నకు 15వర్ధంతి వారిని స్మరిస్తూ శ్రద్ధాంజలి గట్టించారు. మండల నాయకులు.సీనియర్ వైసీపీ నాయకులు మాజీ వైసీపీ మండల కన్వీనర్ భాస్కర్ గౌడు.వైస్ ఎంపీపీ రమణరెడ్డి. కొండూరు కృష్ణా రెడ్డి.మినికి సుబ్బారెడ్డి,రాధరెడ్డి.సర్పంచ్ రెడ్డెప్ప నాయుడు.గెవన్న.ఉదయ్ శంకర్ రెడ్డి. సి హెచ్ ప్రకాష్, మైనార్టీ యువ నాయకులు సర్దార్ బాషా,ఉప సర్పంచ్ నాగరాజ,రెడ్డివీరేగౌడ్.రమణ. సుభాష్, కృష్ణప్ప, శివ,అంబరీష్,సుబ్రహ్మణ్యం,సిహెచ్ మంజునాథ్,ప్రతి శేఖర్ నాయుడు, ఇమ్రాన్,నారాయణస్వామి, కత్తివాలెప్ప అలాగే మేజర్ పంచాయతీ చెంబకూరు గ్రామ పంచాయతీ లో జీకే చంద్ర ఆధ్వర్యంలో మహానేతకు చిత్ర పటానికి పూలమాల వేసి వర్ధంతి వేడుకలు జరుపుకొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాసులు తిప్పరాజు వాలిరెడ్డ్,నాగ రాజస్వామి, సిహెచ్ అంబరీష్రెడ్డి, కిట్ట కృష్ణమూర్తి. చంద్ర,విశ్వనాథ్ రెడ్డి.షాంషీర్,రాజన్న.ఉస్మాన్,రాజేష్,విజయ్,బాకా వెంకటరమణ, రాజు,నాయకులు కార్యకర్తలు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని అన్నదానం నిర్వహించడం జరిగింది.

# మరపురాని నేత వైఎస్ఆర్ .ది లెజెండ్




రాయల్ జర్నలిజం (రాయచోటి) సెప్టెంబర్ 2: వైఎస్సార్ . ఆ పేరు వినపడగానే తెలుగునేల మీద ప్రతి గుండె స్పందిస్తుంది.మహానుభావుడు. అంటూ ఆయన జ్ఞాపకాలను తడుముకుంటుంది. మరపురాని మహానేత వైఎస్సార్. ది లెజెండ్. 2009.. సెప్టెంబర్ 2. ఒక దుర్దినం. తెలుగుజనం గుండెమీద బండ పడ్డ దినం. నిరంతరం తమ గురించి, తమ మేలు గురించి ఆలోచించే ఓ పాలకుడిని కోల్పోయిన రోజు. పదిహేనేళ్ళు గడిచిపోయాయి.ఆ జ్ఞాపకాలు చెరిగిపోలేదు. ఆ రూపం చెదిరిపోలేదు. ఆ నవ్వుల రేడు.సంక్షేమసారథి లేడుగానీ ప్రజల జ్ఞాపకాల్లో నిలిచిపోయాడు.వర్షం గురించి కలవరించే మనిషి. ఊరూరా వర్షం లెక్కలు వేసుకునే ముఖ్యమంత్రి. జలసిరులతో పంటలు బాగా పండాలని, రైతన్నల గడపల్లో సంతోషం వెల్లివిరియాలన్నది నిరంతర తపన. వైఎస్సార్ దగ్గర పనిచేసిన అధికారులు తరచూ గుర్తు చేసుకునే విషయమిది. వర్షం పడుతుంటే కిటికీ పక్కన చేరి హర్షాతిరేకం ప్రకటించే వైఎస్సార్ కన్నా రైతుబంధువు ఎవరుంటారు?పదిహేనేళ్ల క్రితంఆ సెప్టెంబర్ 2న కూడా అదే రోజు. మేఘాలు పట్టాయి. రాజన్న ప్రజాబాట పట్టారు. రచ్చబండలో ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకోవాలని బయలు దేరారు. వర్షం మొదలయిందో. ముందే దుశ్శకునం పలికిందో ఆకాశం భోరుమంది. వైఎస్సార్ పయనిస్తున్న హెలికాప్టర్ పావురాలగుట్టలో కూలింది. అంతా అన్వేషణ. రాజన్న తిరిగొస్తాడన్న ఆశ.ఆయన,రాలేదు.తిరిగిరాని లోకాలకు మరలిపోయిన రాజన్న ఇక లేడన్న చేదునిజం భరించడానికి వేలాది గుండెలకు సాధ్యం కాలేదు. ఆ దుఃఖసాగరంలోనే మునిగిపోయిన జీవితాలెన్నో. గుండెలాగిపోయిన బతుకులెన్నో. కాలం ఆగిపోలేదు. కదలిపోతూనే వుంది. పదిహేనేళ్లయినా రాజన్న స్మృతులు చెరిగిపోలేదు. ఎక్కడ సంక్షేమ ఫలాలు అందుతున్నా. ఎక్కడ అభివృద్ధి జాడలు కనిపించినా. ప్రాజెక్టులు కనిపించినా రాజన్న పేరే తలపుకొస్తుంది. తన ముందు తన తర్వాత కూడా ఏ నాయకుడూ తలపెట్టలేనని పథకాలను ప్రవేశపెట్టిన ఆ ఘన చరిత్ర చరిత్ర పుటల్లో చెరగని ముద్ర. ఆ మహానేత వైఎస్ఆర్ 15 వ వర్ధంతి కార్యక్రమాలను వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాయచోటి నియోజకవర్గంలో గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ విగ్రహాలకు, చిత్రపటాలుకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాలాభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. జోహార్ వైఎస్ఆర్ అంటూ పెద్దఎత్తున నినాదాలు కార్యకర్తలు, నాయకులు చేశారు.

# 10 వేల ఎకరాల్లో వరి నీటిమునక



రాయల్ జర్నలిజం (కాకుమాను) మండల పరిధి గ్రామాల్లో కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు సుమారు పదివేల ఎకరాల్లో మరి నీట మునిగిందని అధికారులు గుర్తించారు. పొన్నూరు రామకోటేశ్వరి తో పాటు మండల వ్యవసాయ శాఖఅధికారిని కె కిరణ్మయి నీటి ముంపుకు గురైన ప్రత్తి పంట పొలాలను పరిశీలించారు. ఈ కార్రృమంలో లాం శాస్త్రవేత్తలు యం.నగేష్ , ఎస్. ప్రతిభ శ్రీ , వి. మనోజ్ మరియు డి ఆర్ సి ఇన్చార్జి డి డి ఎ సునీత , ఏ ఓ రాజవంశీ మరియు ఆయా గ్రామాల రైతులు లు పాల్గొన్నారు.ఇందులో భాగంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ప్రత్తి పంట పొలంలో నీటిని తీసివేసి అంతర కృషి చేసి పొలం ఆరేలా చూడాలని తర్వాత మల్టీ -%ఖ% (13.0.45) 10 గ్రాములు లేదా పోలిఫీడ్ (19:19:19) 10 గ్రాములు లేదా యూరియా 20 గ్రాములుం 10 గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని మరియు 90 రోజుల లోపు వయసు వున్న పొలంలో బూస్టర్ డోస్ గా 30 కిలోల యూరియాం 10 కిలోల పొటాష్ ఒక ఎకరాకు వేసుకోవాలి. Borax 1.5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.గూడ, పూత రాలుతుంటే planofix 1 మి. లీ/ 4.5 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలనీ ఆకుమచ్చ, బ్యాక్టీరియా తెగుళ్ళు ఆశించే అవకాశం ఉంది కనుక COC 30 గ్రాములుం ప్లాంటమైసిన్ 1 గ్రాము 10 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి. కాయకుళ్ళు వున్నచోట %జూతీశీజూఱఎశీఱఓశీశ్రీవ% 1 మి.లీ./ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలనీ రైతులకు తెలియ చేసారు.మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ సుమారుగా 10000 ఎకరాలు వరి పొలాలు నీటిలో మునిగి వున్నాయని అయితే శాస్త్రవేత్తల అంచనా ప్రకారం వరి మొక్క 4నుండి 5 రోజులు నీటిలో ఉన్నప్పటికీ నష్టము వాటిల్లదు అని పొలంలో నీటిని తీసివేసి 30 కిలోల యూరియాం 15 కిలోల MOP అదనం గా వేసుకోవాలి. BLB వచ్చే అవకాశం ఉంది కనుక పొటాష్ తప్పనిసరిగా వేసుకోవాలి. నేరుగా విత్తిన వరిలో నెల రోజుల లోపు వున్న పంటలో మొక్కలు చనిపోయినట్లయితే అక్కడ ఒత్తుగా వున్నచోట మొక్కలు పీకి నాటుకోవాలి. లేదా నారు తెచ్చుకొని నాటుకోవాలని రైతులకు సూచించారు.పొన్నూరు ఎ డి ఎ మరియు కాకుమను ఎ ఓ , తహసీల్దార్ బి. వి. వెంకట స్వామిని కలిసి పరిస్థితి వివరించారు. నల్లమడ డ్రైనేజీ జే ఇ శివ ప్రస్తుతం నల్లమడ లోకి పొలాలు నుండి నీరు వెళ్తున్నది అని తహశీల్దార్ కి తెలిపారు.

## వైసీపీకి ఓట్లు వేయలేదని బండ్ల రస్తా మూసేశారు

*మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అనుచరుల దాష్టికాన్ని వ్యతిరేకిస్తూ కలెక్టరేట్ ఎదుట గ్రామస్తుల ధర్నా*




రాయల్ జర్నలిజం (రాయచోటి) సెప్టెంబర్ 2: వైసిపి కి ఓట్లు వేయకుండా తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేశారని 100 సంవత్సరాలుగా మనుగడలో ఉన్న బండ్ల రాస్తాను వైసీపీ పార్టీ నాయకులు మూసివేసారంటు తమకు న్యాయం చేయాలని చిన్నమండెం మండలం దిగువగొట్టి వీడు జంగంపల్లి వాసులు అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ ఎదురుగా సోమవారం ధర్నా చేశారు. చిన్నమండెం మండలం దిగువగొట్టి వీడు గ్రామం జంగంపల్లిలో తాము నివాసం ఉన్నప్పటికీ పక్కనే ఉన్న గాలివీడు మండలం ఎగువ గొట్టివేడు గ్రామంలో 100 ఎకరాల వరకు వ్యవసాయ భూములు ఉన్నాయని ఆ భూముల్లో వ్యవసాయం చేయడానికి జంగంపల్లి నుండి తమ భూముల్లోకి వెళ్ళడానికి 1006 మరియు 1007 లలో బండ్ల రస్తా పూర్వకాలం నుండి ఉండేదని గత అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి కి ఓట్లు వేయలేదని బండ్ల రస్తాలు మూసేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.వైసీపీ పార్టీ గాలివీడు మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి బంధువులైన తమటం చంద్రశేఖర్ రెడ్డి, వెంకట శివారెడ్డి, సిద్ధారెడ్డి శివనాథరెడ్డి వేమనాథరెడ్డి విశ్వనాథరెడ్డి అందరూ కలిసి తమకు గుండాలస్తా లేకుండా మూసివేసారని వ్యవసాయ పనులు చేసుకోవడానికి ఆటంకాలు సృష్టించారని వీరిపై కఠిన చర్యలు తీసుకొని ముందున్న దారిని ఏర్పాటు చేయాలని వారు నినాదాలు చేశారు. గాలివీడు మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి రాయచోటి మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి కి ముఖ్య అనుచరుడని తాము తెలుగుదేశం పార్టీ అభిమానులమని మొదటి నుండి కూడా సదరు భూ యజమానుల నుండి తమకు ఇబ్బంది పెడుతూనే వస్తున్నాడని వైఎస్ఆర్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మమ్మల్ని నోరు మెదపనిచ్చేవాడు కాదని విమర్శించారు నిరసన కార్యక్రమం అనంతరం గ్రామస్తులందరూ జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు అనంతరం రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు రాంప్రసాద్ రెడ్డి కలిసి దారి సమస్యను వివరించారు. దారి సమస్యను తక్షణం పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ కు అప్పటికప్పుడు టెలిఫోన్ ద్వారా తెలియజేశారు గ్రామస్తులకు మద్దతుగా పరిరక్షణ సంస్థ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈశ్వర్ సిపిఎం జిల్లా కార్యదర్శి రామాంజులు భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లం తాతయ్య తదితరులు పాల్గొన్నారు జంగంపల్లి గ్రామస్తులైన మహేశ్వర్ బాలాజీ సుధాకర్ , భద్రయ్య కోటా వెంకటప్ప కామినేని ఆంజనేయులు చంద్ర చిన్నకొండు రాజన్న మహిళలు వంద మంది వరకు గ్రామస్తులు పాల్గొన్నారు

## మంత్రి క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కు పోటెత్తిన ప్రజలు

*జిల్లా నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన అర్జీదారులు*



రాయల్ జర్నలిజం (రాయచోటి,)సెప్టెంబర్ 2 : రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు విశేష సంఖ్యలో హాజరయ్యారు.గతంలో ప్రజల సమస్యలు పరిష్కారం కాక ఎన్నో కష్టాలు, కన్నీళ్లతో కాలం వెలదీసిన బాధితులకు రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నిర్వహించిన ప్రజా దర్బార్ బాధితులకు భరోసానిస్తోంది.మంత్రివర్యులు ఉదయం 6 గంటల నుంచి ప్రజల అర్జీలు స్వీకరిస్తూ సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నారు. ప్రజా దర్బార్ కు వందల సంఖ్యలో ప్రజలు వస్తున్నప్పటికీ ఏమాత్రం విసిగించుకోకుండా వారిని చిరునవ్వుతో పలకరిస్తూ ముందుకు వెళుతున్నారు. దీంతో బాధితులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, అనంతపురం, జిల్లాల నుంచి కూడా ప్రజా దర్బార్ కు పలు సమస్యలపై ప్రజలు పోటెత్తారు. వారందరినీ ఆయన ఆప్యాయంగా పలకరిస్తూ అర్జీలు స్వీకరించారు.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM
3 TUESDAY SEPTEMBER 2024
మంగళవారం 3 సెప్టెంబర్ 2024


# సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే అటువంటి వారిపై కఠిన చర్యలు



రాయల్ జర్నలిజం(చెన్నూరు,) సెప్టెంబర్,2 : ఒక వర్గం వారిని ఒక మతం వారిని కించపరిచే విధంగా సోషల్ మీడియా. వాట్సాప్ గ్రూప్ లో రెచ్చగొడుతూ పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెన్నూరు సీఐ. పురుషోత్తం రాజు తెలిపారు. సమాజానికి ఉపయోగపడే విధంగా సోషల్ మీడియా వాట్సాప్ గ్రూపులో వాడుకోవాలని సూచించారు. గొడవలు కు దారి తీసే విధంగా రెచ్చగొట్టే మాటలు విషయాలు పోస్ట్ చేయవద్దని చెన్నూరు మండలం సోషల్ మీడియా వాట్సాప్ గ్రూపులకు ఆయన హెచ్చరించారు. మంచి విషయాలు సమాజానికి ఉపయోగపడే విధంగా గ్రూపులను వాడుకోవాలని ఆయన కోరారు.

# ఘనంగా ఉప ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు





రాయల్ జర్నలిజం(కడప,) సెప్టెంబర్.2: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జి వి రమణ, మాలే శివ ల ఆధ్వర్యంలో ఉదయం గోకుల్ సర్కిల్ నుండి వన్ టౌన్ సర్కిల్ వరకు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో నిర్వహించారు. జనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా కో ఆర్డినేటర్ మరియు కడప అసెంబ్లీ ఇంచార్జీ సుంకర శ్రీనివాస్ పాల్గొని దారి పొడువునా కాలువలు శుభ్రం చేస్తూ నగరంలోని రోడ్లపై చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు. అనంతరం నగర అధ్యక్షుడు బోరెడ్డి నాగేంద్ర ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కడప జిల్లా ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ పత్తి విశ్వనాథ్, నగర ప్రధాన కార్యదర్శి సాయి స్వరూప్, ఉపాధ్యక్షులు భరత్,శేష,కార్యదర్శులు తరుణ్,వినయ్,సుబ్బారాయుడు,వెంకటేష్ జనసేన పొలిటికల్ సెక్రెటరీ ఫ్రాన్సిస్ అలీ నాయకులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



(రామసముద్రం)సెప్టెంబర్ 2 రాయల్ జర్నలితం: రామసముద్రం మండలం గాజుల నగరంకి చెందిన నారాయణరెడ్డి కుమారుడు ఉమా శంకర్ రెడ్డి (34) తనకు భార్య ఇద్దరూ పిల్లలు ఉన్న ఉన్నారు.త్రాగుటకు బానిసై ఇంటిని పట్టించుకోకుండా తిరుగుతూ భార్యతో తరచూ గొడవపడి జీవితంపై విరక్తి చెంది నెన్న నెల 20వ తేదీ పురుగుల మందు తాగి ఆత్మహ త్యాయత్నానికి పాల్పడ్డాడు.వెంటనే కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రిలో చేర్పించారు. ఉమా శంకర్ రెడ్డి చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందాడు. భార్య పిల్లలు కన్నీరు మున్నీరు అవుతున్నారు. రామసముద్రం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బాలాజీ పై అట్రాసిటీ కేసు నమోదు



(రామసముద్రం)సెప్టెంబర్ 2 రాయల్ జర్నలిజం: రామసముద్రం మండలం ఆర్ నడింపల్లె గ్రామానికి చెందిన బాలాజీ పై అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.ఎస్సై కథనం మేరకు ఆర్ నడింపల్లె గ్రామానికి చెందిన బాలాజీ అదే గ్రామానికి చెందిన రెడ్డెప్ప పై దౌర్జన్యం చేసి కులం పేరు తో దూశించి రెడ్డెప్ప పై ఇటుక రాయితో తలపై కొట్టి గాయ పరిచాడని అడ్డు వచ్చిన రెడ్డెప్ప భార్య ని కూడ కొట్టాడని తలకు పెద్ద గాయం అయ్యిందని రెడ్డెప్ప ఆసుపత్రి లో చికిత్స పొందుతూ ఇచ్చిన పిర్యాదు పై బాలాజీ పై కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

# పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి



(లక్కిరెడ్డిపల్లె) సెప్టెంబర్ 2 రాయల్ జర్నలిజం : పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ,అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి ,మండల ఉపాధ్యక్షుడు సమరసింహారెడ్డి,మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్లు కొనియాడారు. వైయస్సార్ 15వ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక మూడు రోడ్ల కూడలి లోని వైయస్సార్ విగ్రహానికి గజ మాలలు వేసి జోహార్ వైయస్ఆర్ అంటూ నినాదాలు చేస్తూ,పూలమాలు వేసి నివాళులర్పించారు. మండలంలోని కస్తూరి రాజుగారిపల్లి గ్రామం చాగలగుట్టపల్లె, దిన్నపాడు గ్రామం నరసింహారాజు గారిపల్లె , బెస్త పల్లె ఎస్సీ కాలనీ, కోనంపేట, పందిళ్ళ పల్లె కస్పా లలోని వైయస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఆయా గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నాగలక్షుమమ్మ సుబ్బరాయుడు, సర్పంచులు వెంకటనారాయణరెడ్డి, గడ్డం కళ్యాణి ప్రభాకర్ రెడ్డి, కాలాడి జనార్దన్ రెడ్డి, రమణయ్య , భేగంబీ వలిసాబ్, చేంద్రాయుడు, గంగమ్మ ఆలయ చైర్మన్ రెడ్డయ్య, ఉపసర్పంచ్ రాజారెడ్డి, రాజ బాబు,సంజీవరెడ్డి,ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి లక్ష్మీనారాయణ, జగన్మోహన్ రెడ్డి, శంకర్ నాయుడు, మాజీ సర్పంచ్ దేవేంద్ర రెడ్డి, దుర్గయ్య, సుబ్బరాజు,మాజీ కోఆప్షన్ సభ్యుడు అహ్మద్ భాషా, మాజీ ఎంపీటీసీ రామ్మోహన్ శెట్టి, శ్రీనివాసులు,మైనార్టీ నాయకులు చాన్ బాషా, బాబ్ జాన్ ,వార్డు మెంబర్లు సైమన్,ఖాజా,తోటంశెట్టి వరుణ్ కుమార్, వైఎస్ఆర్సిపి నాయకులు పచ్చిపాల ధర్మారెడ్డి ,రంగారెడ్డి, పందిళ్ళ పల్లె మద్దిరెడ్డి, బాలకృష్ణ రెడ్డి, తోపిరెడ్డి గోపాల్ రెడ్డి , బి ఎర్రగుడి మల్ రెడ్డి, అశోక్ రెడ్డి, నాగేంద్ర బాబు, మాట్లి రెడ్డెయ్య, రవి ఆచారి, రాఘవ రెడ్డి, ప్రసాద్ రెడ్డి,నారద, వెంకట్రాంరెడ్డి ,చిన్న వెంకటరమణ, ఢిల్లీ విశ్వనాథరెడ్డి, ఉప్పు శ్రీనివాసులు,ఓబులేసు, పురుషోత్తం,ఓబులేసు ,సుబ్బయ్య ,అశోక రాజు, సునీల్ రాజూ, సుబ్బరాయుడు,రఘురామ, రాజ రెడ్డి, అంజి,శివ నారాయణ,జగన్నాథ నాయుడు, ఢిల్లీ విశ్వనాథరెడ్డి, ఓబులేసు , రమణ,ఆంజనేయులు,శ్రీనివాసులు, సుధాకర్,విజయ్, గణేష్,వెంకటరమణ,సందీప్ కుమార్, రవి, శ్రీను,రాంబాబు,ఒబయ, సాయి కుమార్,మోహన్,ఆంజనేయులు, రాజేష్ బాబు, నాగరాజ, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



రామసముద్రం, సెప్టెంబర్ 2, ( రాయల్ జర్నలిజం ): జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని రామసముద్రం మండల కేంద్రం మరియు చెంబకూరులో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నాయకులూ కార్యకర్తలు చెక్పోస్ట్ కూడలిలో భారీ కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. బస్టాండులో కేక్ కట్ చేసి పంచుకున్నారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో పండ్లు కూరగాయలు పంచారు.అలాగే ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జనసేన రాష్ట్ర నాయకులు రాందాస్ చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కకళ్యాణ్ ఆంధ్రరాష్ట్ర రాజకీయాలలో మార్పుతీసుకు రావడంలో ముఖ్యపాత్ర వహించారని, ఆంధ్రరాష్ట్ర ప్రజల అభివృద్ధికి అహర్నిశలూ కష్టపడుతూ అరాచక ప్రభుత్వాన్ని సాగనంపడంలో కృషిచేసిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారని ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అభిమానులకు, యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో సికందర్, ఫోటో స్టూడియో శ్రీనివాసులు, గందోడి అంజప్ప, రమేష్, కోల హరినాథం, మేస్త్రి రామచంద్రప్ప,శివకుమార్, జనార్ధనప్ప,బాబు, చంద్ర, యశ్వంత్, నన, విశ్వనాథ్, గౌతం, రాము,బలిజ సంఘం నాయకులు,అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

## అన్నిదానాల్లో అన్నదానం మిన్న,జోన్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్



రాయల్ జర్నలిజం( రాయచోటి )సెప్టెంబర్ 2 : లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో రాయచోటి వాస్తవ్యులు కీ.శే.కొప్పుల ప్రేమచంద్ర రెడ్డి 6 వ వర్ధంతి సందర్భంగా ఆయన సతీమణి కోప్పల భాగ్యమ్మ ఆర్ధిక సహాయంతో మదనపల్లి, చిత్తూరు రోడ్డు మార్గాన గుడిసెలలో నివసించే పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జోన్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్ తెలిపారు.అనంతరం దాత కొప్పుల భాగ్యమ్మ మాట్లాడుతూ ఈ రోజు కొప్పుల ప్రేమచంద్ర రెడ్డి గారి 6 వ వర్ధంతి సందర్భముగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలని ఉద్దేశంతోనే ఈరోజు చిత్తూరు రోడ్డు మార్గాన మరియు మదనపల్లి రోడ్డు మార్గాన గుడిసెలలో నివసించే పేదలకు నా వంతుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవ కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు లయన్ వి.హరీష్ చంద్ర, బండపల్లి భాను ప్రకాష్, చవ్వాకుల మదన మోహన్,నందిని ట్రావెల్స్ వినోద్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రేమాలయం వృద్ధాశ్రమంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



రాయల్ జర్నలిజం (రాయచోటి) సెప్టెంబర్ 2: రాయచోటి,నియోజకవర్గం రామాపురం మండలం బండపల్లి సమీపంలోనీ ప్రేమాలయం వృద్ధాశ్రమంలో సోమవారం రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు జనసేన పార్టీ అధినేత శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ 53 జన్మదినం సందర్భంగా కాపు బలిజ సంక్షేమ సేన అన్నమయ్య జిల్లా అధ్యక్షులు బుడ్డా శరత్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన, పండ్లు పంపిణి,కేక్ కటింగ్ కార్యక్రమానికి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ మాజీ పాలకమండలి సభ్యులు రాయచోటి నియోజకవర్గం టీడీపీ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొని ప్రేమాలయం లోని వృద్ధులను ఆప్యాయంగా పలకరించి అనంతరం కేక్ కట్ చేసి వృద్ధులకు పంచి పెట్టారు ఈసందర్భంగా జనసేన నాయకులు ప్రసాద్ బాబు కి పుష్ప గుచ్చం అందజేసి శాలువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాపు బలిజ సంక్షేమ సేన అన్నమయ్య జిల్లా కార్యదర్శి సుబ్బయ్య , తంబళ్లపల్లె జనసేన నాయకులు నాగార్జున, హరీష్ ,పరమేష్ ,రవికుమార్,టీడీపీ నాయకులు మన్నేరు రామాంజనేయులు, బడిశెట్టి రవి, బండకింద మనోహర్, ముని,సాధక్, మరి కొంతమంది అభిమానులు పాల్గొన్నారు

# పెండింగ్‌లో ఉన్న అట్రాసిటీ బాధితుల పరిహారాన్ని వెంటనే ఇప్పించాలి

## కలెక్టరుకు దళిత హక్కుల పోరాట సమితి డి హెచ్ పి ఎస్ వినతి



రాయల్ జర్నలిజం (రాయచోటి) సెప్టెంబర్ 2: అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా, నమోదైన ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసులలో బాధితులకు సత్వర న్యాయం చేసి ఆదుకోవాలని, దళిత హక్కుల పోరాట సమితి డి హెచ్ పి ఎస్ నాయకులు జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ కు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యాలయం లో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మండెం సుధీర్ కుమార్ మాట్లాడుతూ, నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో ఆరు నెలల క్రితం నుండి ఎఫ్ ఐ ఆర్ మరియు చార్జిషీట్ స్థాయిలలో 70 కేసులు విచారణలో ఉన్నాయని తెలిపారు, ఈ 70 కేసులకు గాను ఎఫ్ ఐ ఆర్ స్థాయిలో 25% చార్జి సీటు స్థాయిలో 50% నిధులను కేసులను బట్టి పరిహారం కింద చెల్లించాల్సి ఉందని తెలిపారు. అయితే గత ఆరు నెలల కాలం నుండి విచారణ దశలో ఉన్న సుమారు 70 కేసులకు గాను, 70 లక్షల రూపాయలు బాధితులకు పరిహారం కింద చెల్లించాల్సి ఉందని తెలిపారు. ఆరు నెలల కాలంగా పెండింగ్లో ఉన్న పరిహారాన్ని చెల్లించి బాధితులను ఆదుకోవాలని, %ఎష% కేసుల పురోగతికి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ నాయకులు పెద్ద గంగులయ్య శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరులో మహానేత వైయస్సార్ కు ఘన నివాళి



రాయల్ జర్నలిజం(చెన్నూరు,) సెప్టెంబర్,2 : దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రమైన చెన్నూరులో సోమవారం వైయస్సార్ కు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన నివాళులర్పించారు. చెన్నూరు కొత్త రోడ్డులో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెడపల్లె గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గణేష్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల గుండెల్లో గూడు కట్టుకున్న వ్యక్తి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు చంద్ర. వైసిపి యువ నాయకులు పెడ పల్లె ప్రదీప్ రెడ్డి. వెల్డింగ్ రమణ. పలువురు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు. చెన్నూరు ట్రంకు రోడ్డులో వైయస్సార్ విగ్రహానికి మండల వైసీపీ కన్వీనర్. జి ఎన్. భాస్కర్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. మండల వైసిపి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మండల వైసిపి నాయకులు కార్యకర్తలు వారి సహకారంతో కాజీపేట మండలం మునిపాకు గ్రామానికి వెళ్లే రహదారి ప్రక్కన ఉన్న లారెన్స్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఉదయం అల్పాహారం అందించారు.

# రేపటి నుండి బిజెపి పార్టీ సభ్యత్వ నమోదుకార్యక్రమం



(రామసముద్రం)సెప్టెంబర్ 2 రాయల్ జర్నలిజం: రామసముద్రం మండల కేంద్రంలోని బిజెపి నాయకులు సోమవారం మధ్యాహ్నం బజార్ వీధిలోని బిజెపి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రేపటి నుండి జరగబోయే బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం కోసం మండల కమిటీ,శక్తి కేంద్ర ప్రముఖులు హాజరై 37 బూతుల నుండి ప్రతి బూతులో సుమారుగా 200 సభ్యత్వాలు జరిగే విధంగా తీర్మానించడం జరిగింది. సభ్యత్వం కోసం 8800002024 కు మిస్డ్ కాల్ ఇచ్చి సభ్యత్వం పొందవచ్చును.గడిచిన 10 సంవత్సరాల్లో బిజెపి పార్టీ మోడీ ప్రభుత్వం అవలంబించిన విధానాలు, పద్ధతులు,సంస్కరణల వల్ల భారత్ చాలా వేగంగా అభివృద్ధి చెందుతున్నది.ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాజధాని నిర్మాణం కోసం 15 వేల కోట్లు,పోలవరం నిర్మాణం కోసం 12,500 కోట్లు,పారిశ్రామిక కారిడార్ లు,కొత్త విమానాశ్రయాలు రైల్వే లైన్లు ఇవ్వడం జరిగిందని తెలియ జేయడాని సంతోషమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఇంజం ఆనంద, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, జనరల్ సెక్రటరీ శేఖర్,జిల్లా బిజెపి యువ మోర్చా వీర కుమార్,దళిత మోర్చా కృష్ణ, వెంకటేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్యాబ్ డ్రైవర్లకు ఎలక్షన్ బిల్లులు చెల్లించాలి



రాయల్ జర్నలిజం (రాయచోటి )సెప్టెంబర్ 2: మే లో జరిగిన అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎలక్షన్ లకు క్యాబ్ లు ఇవ్వాలసిన లక్షల 30 అద్దె బకాయిలు వెంటనే ఇచ్చి క్యాబ్ డ్రైవర్లను ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రెడ్డి లు పేర్కొన్నారు. సోమవారం అద్దె కిచ్చిన క్యాబ్ డ్రైవర్ల ముక్యులతో కలసి అద్దె బిల్లులు త్వరగా ఇవ్వాలని నిరసన తెలిపిన కార్యక్రమం లో మాట్లాడుతూ మదనపల్లి తబళ్ల పల్లి అసెంబ్లీ ల నియోజకవర్గాలలో 37 వాహనాలు మరియు 7 కాన్వయ్ వాహనాలు 2నెలలు ఎన్నికల నిమిత్తం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆదేశాల మేరకు వెహికల్స్ ఏర్పాటు చేయగా ప్రభుత్వమ్ ఇచ్చిన బడ్జెట్ ను వేరే అవసరాలకు వాడుకొని అద్దెకిచ్చిన క్యాబ్ డ్రైవర్లకు మొండి చేయి చూపడం తో క్యాబ్ డ్రైవర్లు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని తెలిపారు. అడిషనల్ బడ్జెట్ వస్తుందని 3నెలలలుగా ఆఫీస్ చుట్టూ తిప్పుకోవడం అధికారులకు తగదన్నారు. అనంతరం కలెక్టర్ కు పిర్యాదు చేయగా త్వరలో పెండింగ్ బిల్లులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో షేక్ అయిషా వలి, రమణా నాయుడు, సత్య, సుందరం సైదులు పాల్గొన్నారు

# కృష్ణానదిలో వరద ఉధృతి.. పెదలంకలో కొట్టుకుపోయిన 300 పాడి గేదెలు

తూళ్లూరు: మండలంలోని కృష్ణా నది సమీపంలో లంక గ్రామాలు పూర్తిగా వరద నీటిలో మునిగిపోయాయి. రాయపూడి పెదలంకలో సుమారు 300 పాడి గేదెలు వరద నీటిలో కొట్టుకుపోయాయి. సుమారు 300 మంది గ్రామస్థులను సమీపంలోని ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం పునరావాస కేంద్రానికి తరలించారు. ఇంకా సుమారు 70 మంది బాధితులు పెదలంకలోనే ఉన్నారు. వారంతా ఇళ్లపైకి ఎక్కి సాయం కోసం అభ్యర్థిస్తున్నారు. హెలికాప్టర్ల ద్వారా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. గ్రామంలో 170 కుటుంబాలు ఉండగా.. సుమారు 400 మంది జనాభా నివసిస్తున్నారు.

**కృష్ణా నది కరకట్టకు పొంచి ఉన్న ప్రమాదం**

కృష్ణా నదిలో వరద ఉధృతి కారణంగా మంతెన సత్యనారాయణ ఆశ్రమం సమీపంలో కరకట్టకు ఉన్న గేటు వద్ద వరద నీరు లీక్ అవుతోంది. ఆదివారం అర్ధరాత్రి ఆ ప్రాంతాన్ని మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే తెనాలి శ్రవణ్‌కుమార్, సీఆర్డీఏ కమిషనర్ కాటంనేని భాస్కర్ పరిశీలించారు. కంకర, ఇనుప షీట్లు వేసి జేసీబీల సాయంతో వరద నీటిని నిలిపేందుకు అధికారులు, స్థానికులు తీవ్రంగా శ్రమించారు. సుమారు 5 గంటలపాటు వరద నీటిని అరికట్టడానికి ప్రయత్నించారు. కానీ మళ్లీ లీకేజీ ప్రారంభమైంది. సోమవారం ఉదయం కరకట్ట వద్ద వరద నీరు లీక్ అవుతున్న ప్రాంతాన్ని సీఆర్డీఏ అధికారులు పరిశీలించారు. కంకర వేసి వరదను అరికట్టాలని సిబ్బందికి సూచించారు. తుళ్లూరు మండలం హరిశ్చంద్రపురం గ్రామం పూర్తిగా జలదిగ్బంధమైంది. కృష్ణానది వరద గ్రామాన్ని చుట్టుముట్టింది. పంట పొలాలు, గృహాలు నీటమునిగాయి. ఈ గ్రామానికి సమీపంలోని కరకట్టకు గండి పడే అవకాశం ఉందని రైతులందరూ కలిసి ఇసుక బస్తాలతో అడ్డుకట్ట వేశారు.

# ఎలాంటి ప్రాణహాని జరగడానికి వీలేదు

(మొదటి పేజీ తరువాయి)

అరవింద వారధి వద్ద కృష్ణా నది కట్ట తెగిపోవడంతో వరద నీరు గ్రామాలను చుట్టుముట్టాయన్నారు. జనరేటర్ల ద్వారా ఫ్లెడ్ లైట్లు ఏర్పాటు చేశామన్నారు. 40 బోట్లు సహాయక చర్యల కోసం నడుపుతున్నామన్నారు. వెజ్ బిర్యానీ, శుద్ధ జలాన్ని ప్రజలకు అందిస్తున్నామన్నారు. జలదిగ్బంధంలో ఉన్న గ్రామాల నుంచి ప్రజలెవరూ బయటకు రాకూడదని ఆదేశించామన్నారు. ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయన్నారు. 10 లంక గ్రామాలలోని గృహాలలోకి నీరు వచ్చేశాయన్నారు. దోనేపూడి వద్ద కరకట్ట బలహీనంగా ఉండటంతో బలోపేతం చేస్తున్నామన్నారు. ఎలాంటి రిస్క్యూ చేసైనా ప్రజలకు నష్టం జరగకుండా చూస్తామన్నారు. ప్రతి నివాస ప్రాంతంలో 25 మంది అధికారులు, పోలీసులు అక్కడే ఉండి గ్రామం వెలుపలకి రాకుండా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. జలదిగ్బంధంలో ఉన్న గ్రామస్తులకు భోజనం, అల్పాహారం, శుద్ధ జలం అదే మధ్యాహ్నం రాత్రి అందిస్తున్నామని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు. అన్ని సహాయక చర్యలు యంత్రాంగం తీసుకుంటుందన్నారు. ఎలాంటి సమస్యలు రాకుండా కలెక్టర్ పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. వరద నీటిలో చిక్కుకున్న గ్రామాలలోని వారికి అన్ని సౌకర్యాలు అందుతున్నాయని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనంద్ బాబు తెలిపారు. నిత్యవసర సరుకులు అందిస్తున్నామని, సంరక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. గ్రామాలలో ఉన్న వారికి అన్ని సహాయక చర్యలు చేపట్టామన్నారు. లంక గ్రామాలలోకి ఎవరు వెళ్లకుండా పోలీస్‌లు పహారా కాస్తున్నారని జిల్లా ఎస్పీ తుషార్ డూడి చెప్పారు. ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# సహాయ చర్యలలో నిమగ్నమైన జిల్లా పోలీసులు, ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలు

(మొదటి పేజీ తరువాయి)



ముంపు ప్రాంతాల్లోనే బాధితులకు ఆహారం, మంచినీరు అందించాలని పోలీస్ సిబ్బందిని, ఎన్డీఆర్ఎఫ్, ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను ఆదేశించారు. కొల్లూరు మండలంలోని ముంపు గ్రామాలైన చిలుమూరు లంక, ఈపూరు లంక, సుగుణ లంక, పెద్దలంక, చింతల లంక, పెసరలంక, ఆవులు వారి పాలెం, గాజుల లంక, పోతర్లంక, కృష్ణా నగరు, తోకలవారిపాలెం, తురకపాలెం, తిప్పలకట్ట, కిష్కింద పాలెం, తడికలపూడి, జువ్వలపాలెం, శ్రీరంగపురం, గుంటూరు గూడెం, కొత్తగూడెం ప్రాంతాలలో, బట్టిప్రోలు మండలంలోని చింతమోటు, పెదలంక, పెసర్లంక, ఓలేరు, పల్లెపాలెం గ్రామాల్లో పోలీస్ సిబ్బంది, ఎన్.డి.ఆర్.ఎఫ్, ఎస్.డి.ఆర్.ఎఫ్, ఫైర్ సిబ్బంది విస్తృతంగా సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వరద ముంపునకు గురైన కొల్లూరు, భట్టిప్రోలు మండలంలోని సుమారు 20 లంక గ్రామాలకు రోడ్డు మార్గాలు పూర్తిగా జలమయం అయినాయన్నారు. 10 గ్రామాలలో సుమారు అడుగు పైనే వరద నీరు వచ్చిందన్నారు. నిన్న మధ్యాహ్నం నుండి రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి సుమారు 6000 మందిని సహాయ పునరావాస కేంద్రాలకు తరలించడం జరిగిందన్నారు. కొంతమంది ప్రజలు గ్రామాలను విడిచి రావడానికి ఇష్టపడలేదని వారికోసం ప్రతి గ్రామంలో ఇద్దరు పోలీసు అధికారులను ఉంచడం జరిగిందన్నారు. వారికి కమ్యూనికేషన్ సెట్స్ ను అందించి వాటి ద్వారా ఆ గ్రామాలలోని పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నామన్నారు. కొల్లూరు మండలంలోని చిలుమూరు లంక గ్రామంలో అడిషనల్ ఎస్పీ టి.పి విఠలేశ్వర్ ఉన్నారని, వారితోపాటు స్పెషల్ పార్టీ బృందం అక్కడ పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారన్నారు. ప్రజలను రక్షించేందుకు ఎటువంటి విపత్కర పరిస్థితులనైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఎన్. డి.ఆర్.ఎఫ్, ఎస్.డి.ఆర్.ఎఫ్, ఫైర్, స్పెషల్ పార్టీ లతో సిద్ధంగా ఉన్నామన్నారు. ముగ్గురు డిఎస్పీలు, 10 మంది సిఐలు, 20 మంది ఎస్ఐలు, సుమారు 400 మంది పోలీస్ సిబ్బందితో కృష్ణానది కరకట్ట పరివాహక ప్రాంతాలలోని పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామన్నారు. లంక గ్రామాలకు వాహన రాకపోకలకు అనుమతించడం లేదన్నారు. బాధితులకు అవసరమైన ఆహారం, మంచి నీరు తరలిస్తున్నామన్నారు. ముంపునకు గురైన ప్రాంతాలలో చిక్కుకున్న వారిని పడవల సహాయంతో పునరావాస కేంద్రాలకు తరలించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఎవరు అధైర్య పడవద్దని, సహాయ చర్యలు అందించడంలో పోలీస్ శాఖ నిమగ్నమై ఉందన్నారు. ప్రజలను రక్షించి సురక్షితమైన ప్రాంతాలకు చేర్చేందుకు రెస్క్యూ బృందాలు అప్రమత్తంగా ఉన్నాయన్నారు.

# వరదలకు నష్టపోయిన రైతులకు చేయుతనిచ్చేదెవరు ?

రాయల్ జర్నలిజం (బాపట్ల ) సెప్టెంబర్ 2 : గత రెండు రోజులు కురిసిన భారీ వర్షానికి బాపట్ల ప్రాంత రైతులు పూర్తిగా దెబ్బ తిన్నారని వారి పరిస్థితిని దిక్కు తోచని స్థితికి చేరిందని బాపట్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గవిని కృష్ణమూర్తి అన్నారు. సోమవారం వై ఎస్ ఆర్ పార్టీ నాయకులతో కలిసి వరదకు మునిగిన ప్రాంతాలను తిరిగి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబరు నెల వచ్చినా రైతులకి కనీసం ఎరువులను అందించలేకపోయారని, బయట ఎరువుల ధరలు ఎమ్మార్పీలను మించి అమ్ముతుంటే ప్రభుత్వం చేతకాక చూస్తున్నారని, వీటిని అధిగమించి రైతు నారు వేసుకుంటే ఇటీవల కురుసిన అకాల వర్షం పూర్తిగా రైతుని దెబ్బతీసిందని అన్నారు. గత ప్రభుత్వ0 హయాంలో చిన్న వర్షం వచ్చిన వెంటనే అధికార యంత్రాంగం రైతు భరోసా కేంద్రాల ద్వారా, సచివాలయాల ద్వారా రంగంలోకి దిగి నష్టాన్ని అంచనా వేయడం, రైతుల కష్టాన్ని పరామర్శించడం జరిగేదని, అయితే ఈరోజు అసలు ప్రభుత్వపాలనే లేదని విమర్శించారు. కనీసం ఇప్పటికైనా కన్ను తెరిచి రాష్ట్రానికి వెన్నెముకైన రైతును కాపాడకపోతే వైఎస్ఆర్ సిపి రైతాంగం తరఫున పోరాటానికి సిద్ధం కావాల్సి వస్తుందని అన్నారు. అనంతరం బాపట్ల వైఎస్ఆర్సిపి జెసిఎస్ కన్వీనర్ వడ్డేముక్కలు డేవిడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాం లో జూన్ నెల 1 వ తేది కల్లా రైతు



భరోసా వచ్చేదని, కానీ ఈరోజు రైతు నాటు వేసుకోవడానికి, దుక్కి దున్నకోవడానికి నేడు రైతు పెట్టిన ఖర్చు పూర్తిగా నేలపాలు అయిందని, ఇప్పటికైనా ప్రభుత్వం ఇస్తామన్న 20 వేల రూపాయలు తక్షణమే రైతులకు అందజేయాలని, నష్టాన్ని అంచనా వేసి నష్ట పరిహారాన్ని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుత బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మకు బాపట్ల నియోజకవర్గం అంటే ఒక్క పీవీ పాలెం మాత్రమే కాదని, మిగతా గ్రామాలు కూడా ఉన్నాయనే విషయం తెలుసుకోవలసిన అవసరం ఉందని, ప్రభుత్వంతో మాట్లాడి రైతులని ఆదుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో, బాపట్ల పట్టణ కన్వీనర్ కాగిత సుధీర్ బాబు, మండల కన్వీనర్ కోకి రాఘవరెడ్డి, జోగి రాజా, చల్లా రామయ్య మరియు ఇతర రైతు నాయకులు పాల్గొన్నారు.

# నిరుపేద అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



రాయల్ జర్నలిజం (బాపట్ల ) సెప్టెంబర్ 2 : అనారోగ్యంతో మృతిచెందిన ఓ నిరుపేద అంత్యక్రియలకు ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు "ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్" ద్వారా గౌరవాధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు. బాపట్ల పట్టణం అగ్రహారం కు చెందిన వైశ్య కులానికి చెందిన బుల్లిశెట్టి రామారావు తీవ్ర అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారన్నారు. రామారావు నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో అంత్యక్రియల ఖర్చులకు "ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్" ద్వారా సహాయం కోరగా మృతుని కుమార్తె ఏల్చూరి సీతమ్మకు ఆర్గనైజేషన్ సభ్యుల సహకార0తో ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించామని వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు. అన0తరం ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ సహాయాన్ని ఆర్జించిన నిరుపేదలందరికీ ఫ్రెండ్స్ ఆదర్శ ఆర్గనైజేషన్ అండగా నిలుస్తుందని ఆయనన్నారు. సహాయాన్ని అర్జి0చముందే తమ దృష్టికి వచ్చిన వెంటనే ఆర్గనైజేషన్ తరపునుండి తమవంతు సహాయ సహకారములు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి భాత్తుల యజ్ఞ సురేష్, కోశాధికారి జోగి సువర్ణ, సభ్యులు బీమా కోటేశ్వరరావు, కందుల శ్రీకాంత్ మరియు రాజారమేష్ ఉన్నారు.

# బాపట్లలో ఘనంగా నిర్వహించిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



రాయల్ జర్నలిజం (బాపట్ల ) సెప్టెంబర్ 2 : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్ననాడు నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో కరువు కాటకాలతో దుర్మార్గమైన పాలన కొనసాగుతున్న రోజుల్లో, ప్రజలకు సంక్షేమ ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చినవ్యక్తి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి అని వై.ఎస్.ఆర్.సి.పి బాపట్ల మండల కన్వీనర్ కోకి రాఘవ రెడ్డి అన్నారు. సోమవారం స్వర్గీయ డా??వైయస్ 15వ వర్ధంతి ని పురస్కరించుకొని స్థానిక నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పారి కార్యాలయంలో బాపట్ల మండల మరియు పట్టణ నాయకులు కలిసి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా జె సి ఎస్ కన్వీనర్ వడ్డేముక్కల డేవిడ్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్మెంట్ గుర్తుకొస్తాయని ప్రజల కష్టాలు తెలిసిన మానవతావాది రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు . బాపట్ల ఎంపీపీ చిన్న పోతుల హరిబాబు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి గారు తన ఐదేళ్ల పాలనలో రాజశేఖర్ రెడ్డి గారి ఆశయ సాధనలో భాగంగా పార్టీలు, కులమతాలకు అతీతంగా పాలన సాగిస్తే , వచ్చిన 90 రోజుల్లోనే ప్రజలకిచ్చిన హామీలు మరిచిపోయే పాలన మళ్లీ చంద్రబాబు నాయుడు చేస్తున్నారని అన్నారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిని కృష్ణమూర్తి మాట్లాడుతూ అకాల వర్షానికి వరద ముంచి రైతు తీవ్రంగా నష్టపోతున్నాడని ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు అవుతున్న పాలనపై దృష్టి సారించలేకపోవటమే ఈనాటి నష్టానికి కారణం అని అన్నారు. బాపట్ల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జోగి రాజా మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి అంటేనే సంక్షేమం రాజశేఖర్ రెడ్డి అంటేనే మూర్తీభవించిన మానవత్వం అని అన్నారు. బాపట్ల పట్టణ కన్వీనర్ కాగిత సుధీర్ బాబు మాట్లాడుతూ బాపట్ల మాజీ శాసనసభ్యులు ఆంధ్ర ప్రదేశ్ మాజీ శాసనసభ ఉపసభాపతి రఘుపతి గారు అమెరికాలో ఉండి అక్కడనుండే వైయస్ రాజశేఖర్ రెడ్డి గారికి నివాళి తెలిపారని కార్యకర్తలకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిన్ని బోయిన ప్రసాద్, నామన చక్రపాణి, చెంచయ్య, సాయిల మురళి, అదే చందు, చింతల రాజశేఖర్, సముద్రాల గౌడ్, మరుప్రోలుశ్రీనివాస్ రెడ్డి, పిన్ని బోయిన రామకృష్ణ, కేథరిన్, ఇనుప గోళ్ళ రంగారావు, జెట్టి జోసెఫ్, కుర్ర రాంబాబు, బులిరెడ్డి, తన్నీరు అంకమ్మరావు, పృథ్వి, అద్దంకి వెంకటేశ్వర్లు, సాంబ చిన్న కేశవులు తదితరుల నాయకులు పాల్గొన్నారు. అనంతరం పాడిసన్ పేట నందు గల స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి ర్యాలీగా వెళ్లి పూలమాలవేసి నివాళులర్పించారు. అక్కడ బాపట్ల మండలం మరియు పట్టణ నాయకులకు ఐనగలూరి మాల్యాద్రి చల్లా రామయ్య, రాజశేఖర్ తదితరులు స్వాగతం పలికారు.

# అంబరాన్నంటిన పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



రాయల్ జర్నలిజం (బాపట్ల ) సెప్టెంబర్ 2 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు బాపట్ల నియోజకవర్గం లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. బైకు ర్యాలీలు, టపాసుల మోతలు, డీజే ల ధ్వనులతో నియోజకవర్గ0 లోని వీధులన్నీ జనసైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులతో కోలాహలంగా ఓ పండుగ వాతావరణం నెలకొంది. స్థానిక చీలు రోడ్డు సెంటరులో గల జనసేన కార్యాలయము వద్ద ఉమ్మడి గుంటూరుజిల్లా జనసేన సమన్వయ కర్త నామన వెంకట శివన్నారాయణ ఆద్వర్యం లో పార్టీ జండా ఎగురవేసి అనంతరం ఓ భారి కేక్ ను కట్ చేశారు. అనతరం పురవీదుల్లో బైక్ ర్యాలీ ను డిజే ల తో హొరెత్తించారు. అనతరం 14వ వార్డులో జనసేన పార్టీ దిమ్మను ఆవిష్కరించి జెండాను ఎగరవేశారు కేక్ కట్ చేశారు.

ఈ సందర్భంగా నామన వెంకట శివ నారాయణ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి హోదాలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు, నియోజకవర్గం లో జనసేన పార్టీ బలం పు0జుకు0టు0దని, రాబోయే రోజుల్లో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మరింత ఘనంగా నిర్వహిస్తామని, ప్రజల ఆశీస్సులు పవన్ కళ్యాణ్ పై ఎల్లవేళలా మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గుంటుపల్లి తులసికుమారి, జిడుగు మాధురి, అర్మళ్ల సుజిత్, నవబోతు తేజా, పడమటి ధర్మారావు, గోపాళం లక్ష్మికళ, కళ్యాణ్, నాగమల్లేశ్వరరావు, సంగీతం యాసోబు, జిట్టా రాజేంద్ర, హుస్సేన్ బేగు దాదా, నంగనం సుబ్బరాజు, శివ రామ ప్రసాద్ , శ్రీనివాసరావు పార్టీ నాయకులు కార్యకర్తలు, జనసేన అభిమానులు తదితరులు విరివిగా పాల్గొన్నారు.



# ఘనంగా జనసేనాని పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



(కురబలకోట) రాయల్ జర్నలిజం : అంగళ్ళు మూడురోడ్ల కూడలి,విశ్వంకాలేజీ దగ్గర సోమవారం జనసేన పార్టీ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను తోట అశోక్,అనిల్ గౌడ్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున నాయకులూ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. అంగళ్లులో రక్తదాన శిభిరాన్ని ఆయన అభిమానులు ఏర్పాటుచేశారు. అలాగే ఆయన అభిమానులు జనసేన,టీడీపీ,బీజేపీ పార్టీల నాయకులూ కార్యకర్తలు కేక్ కట్ చేసి ఒకరికొకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తెలుగుదేశం పార్టీ అన్నమయ్య జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్రయాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కకళ్యాణ్ ఆంధ్రరాష్ట్ర రాజకీయాలలో మార్పుతీసుకు రావడంలో ముఖ్యపాత్రవహించారని,ఆంధ్రరాష్ట్ర ప్రజల అభివృద్ధికి అహర్నిశలూ కష్టపడుతూ అరాచక ప్రభుత్వాన్ని సాగనంపడంలో కృషిచేసిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారని ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అభిమానులకు, యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి షేక్ ఆయూబ్ భాష, తెట్టు గ్రామం ఉపసర్పంచ్ బొగ్గు భాస్కర,తోట అశోక్,అనిల్ గౌడ్,గళ్ళ అంజి,మనోజ్ రాయల్,జె అంజి,మహేష్,ఇమ్రాన్,పూల మనోజ్,పూల లోకేష్,ఎన్.రెడ్డిశేకర్( గఫూర్ ),పవన్,రామచంద్ర, ఎం. ఆనంద్,విశ్వనాథ,రాజోళ్ల వెంకటేష్,సూరి,నరసింహులు, పృధ్వి,తరుణ్,రాజశేఖర,మౌళి,అనీఫ్,ఆలంపల్లి ,హరి తోపాటు ఉమ్మడి నాయకులూ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాంతియుతంగా వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలి

## శాంతి కమిటీ సమావేశంలో సిఐ పురుషోత్తమ రాజు

రాయల్ జర్నలిజం(చెన్నూరు,)సెప్టెంబర్ 2: చెన్నూరు మండల వ్యాప్తంగా జరగబోవు వినాయక చవితి ఉత్సవాలను సంయమనంతో,శాంతియుతంగా జరుపుకోవాలని చెన్నూరు సిఐ పురుషోత్తమ రాజు విజ్ఞప్తి చేశారు .స్థానిక పోలీస్ స్టేషన్లో సోమవారం సాయంత్రం నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల చెన్నూరు గ్రామంలో ఇరువర్గాల మధ్య నెలకొన్న ఘర్షణ దృశ్య ఇరు వర్గాలు సంయమనం పాటించాలని కోరారు .ముఖ్యంగా ఉత్సవాల నిర్వహణలో భాగంగా రికార్డింగ్ డాన్సులు అసభ్యకర నృత్యాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. తెలుగు సంస్కృతి ,సంప్రదాయాలు ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలకు జరుపుకోవాలని సూచించారు .వినాయక చవితి విగ్రహాలు నిలిపే ప్రదేశాల్లో ఎక్కువ శబ్దాలతో కూడిన పద్ధతులను అనుసరించకూడదని హెచ్చరించారు. అలాగే స్థానిక మసీదుకు సమీపంలో వినాయక ఉత్సవాలు కమిటీ నిర్వాహకులు ఆయా వర్గాలకు ఎటువంటి అంతరాయం



కలగకుండా చూడాలని కోరారు .ఆ యా వీధుల్లో ఉండే వారికి కూడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆనందంతో ఉత్సవాలను జరుపుకోవాలని ఆయన కోరారు .ఈ సమావేశంలో నాయకులు జి.ఎన్ భాస్కర్ రెడ్డి ,కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, ఇంది రెడ్డి శివారెడ్డి ,జి శివారెడ్డి ,రవీంద్రనాథ్ రెడ్డి, గంధం ప్రసాద్ , గాడి భాస్కర్,పలువురు నాయకులు ,కార్యకర్తలు, వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## విజయవాడలో వరదలు.. కూటమి ప్రభుత్వంపై వైసీపీ ఎంపీ విమర్శలు

అమరావతి :ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని రాజంపేట వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి విమర్శించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కక్షపూరితంగా ఎన్డీయే నేతలు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడలో భారీ వర్షాలుపడి జనజీవనం అస్థవ్యస్థమైతే ప్రభుత్వం పట్టించుకోలేదు.. కానీ, సినీనటి కాదంబరి జత్వాని వ్యవహారాన్ని మాత్రం ఎందుకు భూత ద్దంలో చూపిస్తున్నారని ప్రశ్నించారు. ఆధారాలులేని నటి వ్యవహారానికి ఎందుకు ఏపీ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది.. నటి వ్యవహారంలో పోలీసులను దోషులుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని మిథున్ రెడ్డి ఆరోపించారు. మదనపల్లె ఫైళ్ల కేసుపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారు. గుడివల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఘటనను ప్రభుత్వం ఎందుకు సీరియస్ గా తీసుకోవడం లేదని మిథున్ రెడ్డి ప్రశ్నించారు. గుడివల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఘటనపై ఆధారాలు ఉన్నాయని విద్యార్థులు చెబుతున్నారు. చంద్రబాబు, లోకేశ్ లు మాత్రం పట్టించుకోవడం లేదని మిథున్ రెడ్డి విమర్శించారు. ప్రశ్నించిన వారిని కూటమి నేతలు భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. పుంగనూరులో మున్సిపల్ ఛైర్మన్, మిగిలిన సభ్యులను భయపెట్టి టీడీపీలో చేరమని ఒత్తిడి తెస్తున్నారని మిథున్ రెడ్డి టీడీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పెద్దపులివేరు వాగు కరకట్ట పొర్లిపారే అవకాశముంది



రాయల్ జర్నలిజం (బాపట్ల ) సెప్టెంబర్ 2 : ప్రకాశం బ్యారేజీ కృష్ణా నది నుంచి 11.50 లక్షల క్యూసెక్కుల వరదనీరు విడుదలవుతుండడంతో భట్టిప్రోలు మండలం పెద్దపులివేరు వాగు కరకట్ట పొర్లిపారే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. భట్టిప్రోలు మండలం పెద్దపులివేరు వాగు కరకట్ట బలహీన పడటంతో జిల్లా కలెక్టర్ సోమవారం మధ్యాహ్నం అక్కడకు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన ఇసుక, మట్టి, కంకర బస్తాలతో కరకట్టను బలోపేతం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. అక్కడే ఉండి పనులను కలెక్టర్ పరిశీలించారు. ఆయనతోపాటు విపత్తు నిర్వహణ, పర్యవేక్షణ జిల్లా ప్రత్యేక అధికారి శేషగిరిబాబు పనులను పరిశీలించారు. కరకట్టకు గండి పడే అవకాశం ఉందని, వరద నీరు రేపల్లె పట్టణంలోకి చేరవచ్చని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. చరిత్రలో ఇంతవరకు అత్యధికంగా వరద నీరు వచ్చిన దాఖలాలు లేవన్నారు. విపత్తు సమయంలో రేపల్లె పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ప్రమాదవశాత్తు కట్ట తెగినప్పటికి ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామన్నారు. అక్కడికక్కడే జల వనరుల శాఖ, పంచాయతీరాజ్ ఇంజనీర్లు, గనుల శాఖ అధికారులతో మాట్లాడి సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దూర ప్రాంతాల నుంచి లారీలు, ట్రాక్టర్లతో కంకర, ఇసుక, మట్టి తెప్పించి కరకట్ట బలోపేతం చేయడంపై జిల్లా సంయుక్త కలెక్టర్ కు ఆయన పలు సూచనలు చేశారు. పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న బాధితులకు అధికారులు అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ వెంకట మురళి ఆదేశించారు. సర్వేపల్లి మండలం ఆంధ్ర రత్న పురపాలక సంఘం ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. నిరాశ్రయులైన వారికి అల్పాహారం, భోజనం, తాగునీరు అందించాలని చెప్పారు. మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలన్నారు. ఆ పాఠశాల పునరావాస కేంద్రం ఆవరణలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం చేపట్టాలన్నారు. వైద్యం అందించడానికి వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, అవసరమైనంత ఔషధాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఆయన వెంట ఆర్డిఓలు జి రవీందర్, హేలా షారోన్, జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.

## ఆధార్ కార్డు ఉంటేనే శ్రీవారి లడ్డూలు.. క్లారిటీ ఇచ్చిన టీటీడీ



అమరావతి : తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రతి భక్తుడికి తగినన్ని లడ్డూలు అందిస్తామని టీటీడీ ఈవో శ్యామలరావు చెప్పారు. శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తులకు ఒక ఉచిత లడ్డూతో పాటు, తగినన్ని 50 రూపాయల లడ్డూ ప్రసాదాలు అందించడమే టీటీడీ లక్ష్యం అన్నారు. స్వామివారిని దర్శించుకోకుండా లడ్డూల కొరకు నేరుగా లడ్డూ కౌంటర్లకు వెళ్ళే భక్తులకు ఆధార్ కార్డు ద్వారా రోజువారి రెండు లడ్డూలు ఇవ్వనున్నట్లు తెలిపారు. టీటీడీ ప్రతిరోజు 3.5 లక్షల లడ్డూలను భక్తులకు విక్రయిస్తున్నదని, ఇందులో 2.5 లక్షల లడ్డూలు మాత్రమే భక్తులకు చేరుతున్నాయని, మిగిలిన లక్ష లడ్డూలు దర్శనం టోకెన్లు లేనివారు కొనుగోలు చేస్తున్నారన్నారు. కొందరు దళారులు లడ్డూలను భారీ మొత్తంలో కొనుగోలు చేసి, బయట ప్రాంతాలలో అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు టీటీడీ విచారణలో తెలిసిందన్నారు. అదేవిధంగా బయట పట్టణ ప్రాంతాల్లో పెళ్లిళ్లు, ఇతర కార్యక్రమాల్లో శ్రీవారి లడ్డూ ప్రసాదాలు పంచుతున్నట్లు మా దృష్టికి వచ్చిందన్నారు. టీటీడీ అనుబంధ ఆలయాలు, సమాచార కేంద్రాలలో కూడా శ్రీవారి లడ్డూ ప్రసాదాలను టీటీడీ విక్రయిస్తోందన్నారు. తిరుమలతో పాటు ఇతర ప్రాంతాలలో ఉన్న శ్రీవారి భక్తులకు కూడా లడ్డూ ప్రసాదాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తద్వారా భక్తులు దళారుల బారిన పడకుండా ఉండడానికి వీలవుతుందన్నారు. తిరుమల లడ్డూ కౌంటర్లలో విధులు నిర్వహించే కార్పొరేషన్ సిబ్బంది భారీ సంఖ్యలో లడ్డూలు విక్రయించినట్లు టీటీడీ విచారణలో గుర్తించామన్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న విధానం ద్వారా టీటీడీ ఐటి వ్యవస్థ సహకారంతో గత 3 రోజులుగా, భక్తుల ఆధార్ కార్డు నమోదుతో విక్రయిస్తున్న లడ్డూలు ఎవరికి ఇస్తున్నారు, దర్శనం చేసుకొని వారు ఎన్ని లడ్డూలు తీసుకొంటున్నారు. కాబట్టి భక్తులు ఈ విషయాన్ని గమనించి, శ్రీవారి లడ్డు ప్రసాదాల విక్రయంపై వస్తున్న వదంతులను నమ్మవద్దని ఈవో విజ్ఞప్తి చేశారు.

## మీరే లేకుంటే మా జీవితాలు ఆగం..జగన్‌తో కృష్ణలంక వాసులు!



అమరావతి : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఇడుపుల పాయలో నివాళి అర్పించారు వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్. అనంతరం విజయవాడ కృష్ణలంక ఏరియాలో రిటైనింగ్ వాల్ దగ్గర కృష్ణా నది ప్రవాహాన్ని పరిశీలించారు. తమ అభిమాన నేతను చూసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. సీఎంగా మీరు ఉన్న సమయంలో కట్టించిన రిటైనింగ్ వాల్ వల్లే మా ప్రాణాలు నిలిచాయని వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు కృష్ణలంక వాసులు. రిటైనింగ్ వాల్ లేకపోతే పూర్తిగా మా జీవితాలు అతలాకుతలమయ్యేవని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సహాయ చర్యల్లో అండగా ఉంటాయని భరోసానిచ్చారు జగన్. భారీ వర్షాలతో విజయవాడ జలమయం కాగా కరకట్టపై మంతెన సత్యనారాయణ ఆశ్రమంలోకి చొచ్చుకెళ్లింది వరద నీరు. ఆశ్రమంలో ఉన్న వారిని ఖాళీ చేయించిన పోలీసులు.. అదే కరకట్టపై ఉన్న ఇంట్లోకి వరద నీరు చేరింది. గంట గంటకీ వరద ఉద్ధృతి పెరుగుతుండగా ప్రకాశం బ్యారేజ్ ప్రమాదంలో పడింది. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని మూడు రోజుల ముందే వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన కూటమి ప్రభుత్వం అవగాహనలోపం, అలసత్వంతో వరద ముంపులో చిక్కుకున్నామని విజయవాడ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. బోటుపై హడావుడి చేస్తూ వచ్చిన చంద్రబాబుని చూసి.. పైపైన తిరగడం కాదు లోపలికి వచ్చి మా దుస్థితిని చూడమని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజులుగా తిండి లేదు, మంచి నీళ్లు లేవంటూ బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సమాధానం చెప్పలేక అక్కడి నుంచి జారుకున్నారు చంద్రబాబు.

## ముస్లింలపై దాడులు.. మౌన ప్రేక్షకుడిలా కేంద్రం: రాహుల్



దిల్లీ: ముస్లిం మైనార్టీలపై నిరంతరాయంగా జరుగుతున్న దాడులను కేంద్రంలోని భాజపా సర్కారు మౌన ప్రేక్షకుడిలా చూస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆదివారం ధ్వజమెత్తారు. ఇటువంటి ఘటనల వెనుక ఉన్న అరాచక శక్తులపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భాజపా అధికారంలో ఉన్న హరియాణా, మహారాష్ట్రల్లో వెలుగుచూసిన రెండు మూకదాడుల నేపథ్యంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆగస్టు 27న.. హరియాణాలోని చరీ? దాద్రీలో గొడ్డుమాంసం తింటున్నాడనే అనుమానంతో పశ్చిమబెంగాల్‌కు చెందిన ముస్లిం వలస జీవిని కొందరు కొట్టి చంపారు. ఈ దాడిలో మరో వ్యక్తి గాయపడ్డారు. మహారాష్ట్రలో.. రైలులో కల్యాణ్‌కు వెళుతున్న ఓ వృద్ధుడు గొడ్డుమాంసం కలిగి ఉన్నాడనే అనుమానంతో కొందరు దాడి చేసి కొట్టారు. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న ఈ వీడియోల స్క్రీన్ షాట్లను షేర్ చేసిన రాహుల్‌గాంధీ.. ద్వేషాన్ని రాజకీయ ఆయుధంగా వాడుకొని అధికార పీఠం అధిష్ఠించిన వ్యక్తులు దేశంలో నిరంతరం భయానక వాతావరణం వ్యాప్తి చేస్తున్నట్లు విమర్శించారు.

## జగన్ ప్రత్యర్థికి బీటెక్ రవికి బంపర్ ఆఫర్ ఇచ్చేసిన బాబు..!



అమరావతి : ఆంధ్రప్రదేశ్ లో విపక్ష వైసీపీ కి వరుస పెట్టి సాకుల మీద షాకులు తగులుతున్నాయి . వైసీపీ నుంచి ఎప్పుడు ఎవరు బయటకు వెళతారో కూడా అర్థం కావడం లేదు. ఈ క్రమంలో నే వైసీపీ నుంచి రాజ్యసభ , ఎమ్మెల్సీలు .. రాజీనామాలు చేస్తున్నారు.. ఇది కొంత కాలంగా కంటిన్యూ అవుతూనే వస్తోంది. అయితే వారికే ఆ పదవులు ఇచ్చే పరిస్థితి లేదన్న వాదన కూడా నడుస్తోంది. కొంత మంది పార్టీ వీడి మరో పార్టీలో చేరినా కూడా వారికి వారి పదవులు ఇచ్చే పరిస్థితి లేదనే అంటున్నారు. ఇక జగన్ ప్రభుత్వం లో ఎమ్మెల్సీ గానే కాకుండా మంత్రి గా కూడా ఉన్నారు మోపిదేవి వెంకట రమణ. ఆ తర్వాత జగన్ మోపిదేవి ని రాజ్యసభకు పంపారు. ఈ ఎన్నికల్లో ఆయన రేపల్లె అసెంబ్లీ సీటు ఆశించారు. జగన్ ఇవ్వలేదు.. చివరకు తన కుటుంబానికి అయినా ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వాలని జగన్ ను కోరినా అస్సలు ఒప్పుకోలేదు. దీంతో మోపిదేవి పార్టీకి రాజీనా మా చేయడంతో పాటు తన ఎంపీ పదవి కూడా వదులుకున్నారు. ఇక ఇప్పుడు మోపిదేవికి ఆ రాజ్యసభ సీటు తిరిగి ఇవ్వట్లేదని అంటున్నారు. ఆయనకు గవర్నర్ కోటాలో ఖాళీ గా ఉన్న ఎమ్మెల్సీ పదవి మోపిదేవికి ఇస్తారని అంటున్నారు. అలాగే పులివెందుల లో వైసీపీ అధినేత జగన్ పై పోటీ చేసిన బీ టెక్ రవి కి కూడా ఈ సారి ఎమ్మెల్సీ ఇవ్వాలని బాబు నిర్ణయం తీసుకున్నారట. గతంలో రవి విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానంలో పోటీ చేసి వైఎస్ . వివేకా నంద రెడ్డిపై విజయం సాధించారు. ఇప్పుడు మరోసారి జగన్ ను పులివెందులలో ధీటుగా ఎదుర్కొనేందుకే ఎమ్మెల్సీ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారని టాక్ ?

## కడప విద్యార్థిని సత్తా.. రూ.1.70 కోట్ల వార్షిక వేతనంతో అమెరికాలో కొలువు



కడప : చెమటోడ్చి కష్టపడి ఫలితం ఏనాటికైనా తిరిగొస్తుందని ఓ యువతి నిరూపించింది. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగం పొందడం అంత సులువుకాదు. అటువంటి వారందరికీ ఈ యువతి రోల్ మోడల్‌గా నిలిచింది. తొలి ప్రయత్నంలోనే కళ్లు చెదిరే ప్యాకేజీతో అగ్రరాజ్యం అమెరికాలో కొలువు దక్కించుకుంది ఏపీ చెందిన ఎర్రనాగుల అమృతవల్లి. ఏకంగా కోట్ల రూపాయల వార్షిక వేతనంతో ఆమెరికాలోని ప్రసిద్ధ కంపెనీలో సాఫ్ట్‌వేర్ కొలువు దక్కించుకుంది. వివరాల్లోకెళ్తే..ఆంధ్రప్రదేశ్‌లోని కడపకు చెందిన ఎర్రనాగుల అమృతవల్లిది ఓ మధ్యతరగతి కుటుంబం. విజయవాడలోని ఓ ప్రైవేటు కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసింది. ఐఐటీ జేఈఈ పరీక్షలో ప్రతిభ చూపినప్పటికీ త్రుటిలో ఐఐటీలో సీటు చేజారింది. అయినా నిరాశ చెందక ఎన్ఐటీ దుర్గాపూర్‌లో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్‌లో చేరింది. అక్కడే బీటెక్ పూర్తి చేసిన అమృతవల్లి.. అమృతవల్లిఉన్నత చదువు కోసం అమెరికా వెళ్లింది. యూనివర్శిటీ ఆఫ్ ఫ్లోరిడాలో కంప్యూటర్ సైన్స్ బ్రాంచ్‌లో ఎంఎస్ పూర్తి చేసింది. డిగ్రీ చేతికొచ్చిన నెల రోజుల్లోనే ప్రముఖ సంస్థ అయిన అమెజాన్‌లో కొలువు దక్కించుకుంది. వాషింగ్టన్‌లోని సియాటెల్‌లో అమెజాన్ కేంద్ర కార్యాలయంలో సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ ఇంజినీర్‌గా ఏడాదికి రూ. 1.70 కోట్ల వార్షిక వేతనంతో జాబ్ కొవసం చేసుకుంది. తమ కుమార్తెకు భారీ ప్యాకేజీతో ఉద్యోగం రావడంపై ఆమె తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అమృతవల్లికి ఉపాధ్యాయులు, బంధువులు అభినందనలు తెలియజేశారు. చిన్నప్పటి నుంచి చదువులో చురుకుగా ఉండేదని, ఆమె ప్రతిభకు మంచి ప్రతిఫలం దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు.

## ఆకెర్ వాగు వరదలో కొట్టుకపోయి యువ శాస్త్రవేత అశ్విని మృతి



కారేపల్లి : ఢీల్లీకి విమానంలో వెళ్ళటానికి హైదరాబాద్ విమానాశ్రాయినికి వెళ్తూ వరద ప్రవాహంలో చిక్కుకోని గిరిజన యువశాస్త్రవేత డాక్టర్ నూనావత్ అశ్విని వరద ప్రవాహంలో కొట్టుకపోయి మృతి చెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కారేపల్లి మండలం గంగారంతండాకు చెందిన డాక్టర్ నూనావత్ అశ్విని తన ప్రతిభతో వ్యవసాయ పరిశోధన రంగంలో సైటింస్ట్‌గా ఢీల్లీలో పని చేస్తుంది. ఆగస్టు 29న సోదరుడి వివాహ నిశ్చయ వేడుకకు హాజరైన ఆమె తిరిగి ఢీల్లీకి విమానంలో వెళ్ళటానికి తన తండ్రి నూనావత్ మోతీలాల్‌తో కలిసి కారులో హైదరాబాద్ విమానాశ్రానికి బయలుదేరారు. మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం ఆకెరు వాగు పొంగి పోర్లుతూ నీరు బ్రిడ్జి పై నుండి ఉధృతంగా ప్రవహిస్తుంది. ఆ వరద నీటిలో చిక్కుకున్న కారు వరద తాకిడి అదుపు తప్పి వాగులోకి దూసుకెళ్ళింది. తాము ప్రయాణిస్తున్న కారు వాగులోకి కొట్టుకపోయిందని, తమకు మెడ వరకు నీళ్లు వచ్చాయని తండ్రి, కూతుర్లు ఫోన్‌లో చివరిసారిగా తమ బంధువులకు చెప్పారు. తర్వాత వారి ఫోన్లు పనిచేయక పోవడం తో వారి ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.

**శవమై తెలిన డాక్టర్ అశ్విని**

విధులలో చేరటానికి ఢీల్లీకి వెళ్తున్న యువశాస్త్రవేత డాక్టర్ అశ్విని మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం ఆకెరు వాగు వరదలో కారు చిక్కుకోని గల్లంతు కాగా ఆమె మృతదేహం సమీపం ప్రాంతంలో గజ ఈతగాళ్లు, అధికారులు గాలింపుచర్యలతో లభించింది. అమె తండ్రి నూనావత్ మోతిలాల్ ఆచూకి ఇంక లభించలేదు. పల్లెటూరులో పుట్టిన పట్టుదలతో అంచెలంచెలుగా ఎదుగుతూ వ్యవసాయ రంగంలో నూతన అవిష్కరణలకు బీజం వేస్తున్న డాక్టర్ అశ్విని ప్రతిభ పాటవాలకు అనేక అవార్డులు పొందింది. ఈ ఏడాది ఏప్రిల్ 19,20,21 తేదిలలో రాయపూర్‌లో జరిగిన అంతర్జాతీయ 4వ అగ్రిమీట్‌లో ఉత్తమ యవశాస్త్రవేత అవార్డును పొందారు. ఎంతో భవిష్యత్తు ఉన్న డాక్టర్ అశ్విని మృతి కారేపల్లి మండల ప్రాంత వాసులలో విషాదం నింపింది.

## డీజిల్ వాహనాల వాడకంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సంచలన ప్రకటన..



అమరావతి : కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ డీజిల్ వాహనాల వాడకంపై సంచలన ప్రకటన చేశారు. త్వరలో డీజిల్ వాహనాలకు గుడ్‌బై చెప్పాలని గడ్కరీ ప్రజలకు సూచించారు. అంతే కాదు డీజిల్ వాహనాల తయారీని నిలిపివేయాలని కార్ల తయారీ కంపెనీలకు మంత్రి విజ్ఞప్తి చేశారు. డీజిల్ వాహనాల తయారీని వెంటనే ఆపకుంటే.. ఈ వాహనాలపై ఇంత పన్ను విధిస్తామని, వాటిని విక్రయించడం కష్టమవుతుందని నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. సీఐఐ కార్యక్రమంలో నితిన్ గడ్కరీ చేసిన ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా సంచలనంగా మారాయి. త్వరలో పెట్రోల్, డీజిల్ వదిలి కాలుష్య రహితంగా మారడానికి కొత్త మార్గంలో నడవాలని మంత్రి గడ్కరీ దేశ ప్రజలకు సూచించారు. అంతేకాదు ఇంధన కాలుష్యం, దాని దిగుమతులను తగ్గించడానికి గడ్కరీ నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నారు. డీజిల్ వాహనాలపై 10 శాతం అదనపు జీఎస్టీని ఆర్థిక మంత్రిని డిమాండ్ చేస్తానని గడ్కరీ చెప్పారు. అంతకుముందు, తన కారు గురించి ప్రస్తావిస్తూ, తన కారు ఇథనాల్‌తో నడుస్తుందని నితిన్ గడ్కరీ అన్నారు. ఈ కారును పెట్రోల్‌తో పోల్చినట్లయితే, దాని ధర కిలోమీటరుకు రూ. 25 అయితే, ఇథనాల్‌తో దాని ధర ఇంకా తక్కువ. ఒక లీటర్ ఇథనాల్ ధర రూ. 60 కాగా, పెట్రోల్ ధర రూ. 120 పైనే ఉంటుందని మంత్రి గడ్కరీ తెలిపారు. వచ్చే పదేళ్లలో పెట్రోల్, డీజిల్‌తో నడిచే వాహనాలను పూర్తిగా తొలగించాలని కోరుకుంటున్నట్లు నితిన్ గడ్కరీ చెప్పారు. ఈ పెట్రోల్, డీజిల్ నడిచే వాహనాలకు బదులుగా ఎలక్ట్రిక్ వాహనాలను మార్కెట్లోకి ప్రవేశపెట్టడం గురించి గడ్కరీ ప్రస్తావించారు. నేటి కాలంలో ఎలక్ట్రిక్ స్కూటర్లు, కార్లు, బస్సులు గొప్ప ఎంపికగా మారాయని నితిన్ గడ్కరీ అన్నారు. సాంప్రదాయ వాహనాలతో పోలిస్తే ఎలక్ట్రిక్ వాహనాలను ఉపయోగించడం వల్ల కలిగే ఖర్చు ప్రయోజనాలు కలిసివస్తాయని మంత్రి స్పష్టం చేశారు. డీజిల్‌పై రూ. 100 ఖర్చు చేస్తే కరెంటు రూ. 4 మాత్రమే వసూలు చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. 2034 నాటికి పెట్రోల్, డీజిల్ వాహనాలను నిషేధించే దిశగా కేంద్ర సర్కార్ ప్రయత్నిస్తోంది. క్లీన్ ట్రాన్స్‌పోర్టేషన్ ఆప్షన్‌లకు మద్దతు ఇచ్చే గడ్కరీ, కాలుష్య స్థాయిలను తగ్గించాలని, ముడి చమురుపై ఆధారపడాల్సి వస్తుందని చెప్పారు. ముడి చమురు ఎక్కువగా విదేశాల నుంచి దిగుమతి అవుతుండటంతో ప్రభుత్వ ఖజానాపై పెనుభారం పడుతోంది. కాగా, ప్రపంచవ్యాప్తంగా చాలా ప్రధాన మార్కెట్లలోఇవి విక్రయాల వృద్ధి మందగిస్తున్నప్పటికీ, తయారీదారులకు భారతదేశం ఆశాకిరణంగా మిగిలిపోయింది. టూవీలర్ దగ్గర నుంచి ట్రాన్స్‌పోర్టు వాహనాల వరకు ఎలక్ట్రిక్ వావానాలు పరుగులు పెడుతున్నాయి. 2023లో దేశంలోని అన్ని విభాగాల్లో దాదాపు 15 లక్షల ఇవిలు విక్రయించినట్లు అంచనా. విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న ఇవి మోడళ్లపై తక్కువ సుంకాన్ని అనుమతిస్తూ దేశ ఇవి విధానంలో మార్పులను కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆమోదించింది. తయారీదారు స్థానిక పెట్టుబడి సోర్సింగ్‌కు హామీ ఇస్తోంది కేంద్రం. మొత్తంమీద, భారతదేశం 2030 నాటికి ఆటో రంగంలోని మొత్తం విక్రయాలలో 30 శాతం ఎలక్ట్రిక్ ఎంపికలతో తయారు చేయాలని చూస్తోంది. పాశ్చాత్య దేశాలు నిర్దేశించిన లక్ష్యాలతో పోలిస్తే ఇది ఆకట్టుకుంటుంది. ప్రపంచంలోని రెండవ అతిపెద్ద కార్ మార్కెట్ అయిన యుఎస్ , 2030 నాటికి మొత్తం విక్రయాలలో 50 శాతం, 2032 నాటికి 67 శాతంఇవిల నుండి రావాలని లక్ష్యంగా పెట్టుకుంది యుకే లో, 2023లో జరిగిన మొత్తం విక్రయాలలో దాదాపు 19 శాతం ఇవిల నుండి రావచ్చు.

# ఉధ్ధృతంగా కృష్ణమ్మ.. భయంకరంగా ప్రకాశం బ్యారేజీ.. ఆందోళనలో ప్రజలు



అమరావతి : ఏపీతోపాటూ.. కర్ణాటకలో కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణానది ఉప్పొంగి, ఉధ్ధృతంగా ప్రవహిస్తోంది. దాంతో.. ప్రకాశం బ్యారేజీ దగ్గర కృష్ణా నది ఉగ్రరూపం కనిపిస్తోంది. ఇంతలా నది ఉప్పొంగి ప్రవహించడం చరిత్రలో ఎప్పుడూ లేదని అధికారులు అంటున్నారు. దాంతో ఏ క్షణాన ఏం జరుగుతుందో అని ప్రజలు టెన్షన్ పడుతున్నారు. ప్రస్తుతం బ్యారేజీ దగ్గరకు 11,39,351 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. ఇదివరకు ఎప్పుడూ ఇంతలా నీరు రాలేదు. ఇదే తొలిసారి. ఐతే.. సాయంత్రం నుంచి ఇన్‌ఫ్లో తగ్గే ఛాన్స్ ఉందని జలవనరుల శాఖ అధికారులు చెబుతున్నారు. ఐతే.. ప్రజలను అలర్ట్ చేస్తూ.. ప్రకాశం బ్యారేజీ దగ్గర 2వ ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ప్రస్తుతం ఔట్ ఫ్లో 11,39,351 క్యూసెక్కులుగా ఉంది. ఇక ఏపీ ప్రభుత్వం కోరడంతో.. విజయవాడకు కేంద్ర ఏర్పాటుతో 10 %చీణ=ఖీ%బృందాలు వచ్చాయి. 4 పంజాబ్, 3 తమిళనాడు, 3 ఒడిశా నుంచి వచ్చాయి. సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. వరదల్లో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు NDRF బృందాలు.. పవర్ బోట్లు, రెస్క్యూ పరికరాలను ఉపయోగిస్తున్నాయి. వరదలు బాగా వచ్చిన ఎన్టీఆర్ జిల్లాలో 8 NDRF బృందాలు, 10 SDRFబృందాలు వరద బాధితుల్ని రక్షిస్తున్నాయి. అలాగే ఒక హెలికాప్టర్ ద్వారా సహాయ కార్యక్రమాలు జరుగుతున్నాయి. మరో 4 హెలికాప్టర్లను రంగంలో దింపేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. నిన్నటితో పోల్చితే, ఇవాళ వర్షాలు తగ్గాయి. ఏపీలో కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడా పడుతున్నాయి. రేపటికి మరింత తగ్గే అవకాశాలు ఉన్నాయి. ఐతే.. తాజా వాతావరణ అంచనాల ప్రకారం.. వారం పాటూ వానలు కొనసాగనున్నాయి. అందువల్ల వరద ఉధ్ధృతి ఇవాళ, రేపు కూడా కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఐతే.. సీఎం చంద్రబాబు, అధికారులు మాత్రం నిరంతరం వరద సహాయ ప్రాంతాల్లోనే తిరుగుతున్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదనీ, పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చేవరకూ తాను ఇదే పనిలో ఉంటానని సీఎం చంద్రబాబు ప్రజలకు తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంతోపాటూ.. నిరంతరం వారికి అన్ని రకాల సదుపాయాలూ అందుబాటులో ఉండేలా చేస్తున్నట్లు తెలిపారు.

# దెబ్బతిన్న రైల్వే ట్రాక్‌కు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు



హైదరాబాద్ : గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో వరంగల్ మహబూబాబాద్ రూట్ లో దెబ్బతిన్న రైల్వే ట్రాక్‌ను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేస్తున్నారు అధికారులు. మూడు చోట్ల సుమారు వెయ్యి మంది సిబ్బందితో ట్రాక్ మరమ్మతు పనులను చేపడుతున్నారు. సికింద్రాబాద్ రైల్వే జీఎం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వర్ష బీభత్సానికి రైల్వే వ్యవస్థ అతలాకుతలమైంది. రైల్వే ట్రాక్లు పలుచోట్ల తీవ్రంగా దెబ్బతిన్నాయి. జోన్ పరిధిలో 101 రైళ్లు పూర్తిగా, మరో 8 పాక్షికంగా రద్దయ్యాయి. 68 రైళ్లను దారి మళ్లించారు. ట్రాక్పైకి వరద నీరు చేరడంతో కాజీపేట-విజయవాడ మార్గంలో అనేక రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. దారి మళ్లించిన రైళ్లు 5-10 గంటల ఆలస్యంగా గమ్యస్థానం చేరుకున్నాయి. మహిళలు, పిల్లలు, వృద్ధులు, ఆరోగ్య సమస్యలున్న ప్రయాణికులు తీవ్ర అవస్థలకు గురయ్యారు. ద.మ. రైల్వే సికింద్రాబాద్లోని రైల్ నిలయంలో 'ఎమర్జెన్సీ కంట్రోల్ రూం'ను ఏర్పాటు చేసింది. మహబూబాబాద్ జిల్లాలోని ఇంటికన్నె-కేసముద్రం మధ్య రైల్వే ట్రాక్ వరదనీటికి తీవ్రంగా దెబ్బతింది. కింద ఉండే కంకర కొట్టుకుపోవడంతో ట్రాక్ వేలాడింది. తాళ్లపూసపల్లి- మహబూబాబాద్ స్టేషన్ల మధ్య వరదనీరు రైల్వేట్రాక్ని కోతకు గురైంది. కేసముద్రం-ఇంటికన్నె స్టేషన్ల మధ్య కంకర కొట్టుకుపోవడంతో రైలు పట్టాలు వేలాడాయి. వరంగల్ మహబూబాబాద్ పరిధిలో మూడు చోట్ల రైల్వే ట్రాక్ దెబ్బతిని మూడు ప్రధాన ప్రాంతాల్లో ట్రాక్ దెబ్బతినడంతో యుద్ధ ప్రాతిపదికన ట్రాక్ పునరుద్ధరణ పనులు చేపడుతున్నారు దక్షిణ మధ్య రైల్వే అధికారులు. 418 .419.. 452 .. ట్రాక్ డిస్టెన్స్ లో సుమారు 20 చోట్ల పట్టాలకి డామేజ్ జరిగింది చిన్నచిన్న డామేజ్ లను ఇప్పటికే మరమ్మత్తు చేసిన రైల్వే అధికారులు.. ఇంటికన్నె తాళ్ల పూసల పల్లి గార్ల దగ్గర జరిగిన డ్యామేజ్ మరమ్మత్ కోసం సుమారు 1000 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. ఇంటికళ్ల దగ్గర 250 మంది పని చేస్తే, తాళ్ల పూసల పల్లి దగ్గర 200 మంది వర్కర్లు ట్రాక్ నీ మరమ్మతు చేసే పనిలో నిమగ్నమయ్యారు. సికింద్రాబాద్ డివిజనల్ మేనేజర్ అనిల్ జైన్, చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ సుబ్రమణ్యం దెబ్బతిన్న ట్రాక్ ని అధికారుల తో కలిసి పరిశీలించారు పనులు వేగవంతంగా నిర్వహించాలని సూచించారు ఇంటికళ్ల దగ్గర నాలుగు జెసిబి లతో ట్రాక్ మరమ్మతు పనులు చేపడుతున్నారు సుమారు పదివేల ఇసుక బస్తాలని అందుబాటులో ఉంచుకున్నారు.

# ఆగిన వలసలు జగన్ వేసిన మంత్రం ఏమిటి?



అమరావతి : వైసీపీ అధినేత వైఎస్ జగన్ కి ఇటీవల కాలంలో రాజ్యసభ సభ్యుల రాజీనామాలు తలనొప్పులు కలిగించాయి. సైలెంట్ గా ఇద్దరు ఎంపీలు రాజీనామాలు చేశారు. అందులో ఒకరు వైఎస్సార్ కుటుంబం నుంచి వీర విధేయుడిగా ఉన్న మోపిదేవి వెంకటరమణ. ఆయన రాజీనామాను అసలు ఎవరూ ఊహించలేదు. దీంతో వైఎస్సార్ విధేయులు ఒక్కొక్కరుగా వీడుతున్నారు అనే సందేశం జనాల్లోకి వెళ్తోంది. ఈ నేపథ్యంలో మరింత మంది ఎంపీలు జంప్ చేస్తారు అనే ప్రచారం సైతం ఊపందుకుంది. దీంతో జగన్ కి వర్షాకాలంలో ఎండాకాలంలా మారింది. ఏకంగా ఫలానా వారు గోడ దూకి వెళ్తారు అనే లిస్ట్ మెయిన్ స్ట్రీఆమ్ మీడియాతో పాటు సోషల్ మీడియాలోను వైరల్ అయింది. దీంతో వైసీపీ లో ఏం జరుగుతుందో ఎవరికీ అర్థం కాలేదు. ఈ క్రమంలో ఎవరైతే పార్టీ మారుతారు అనే ప్రచారం విస్తృతంగా సాగిందో వారే మీడియా ముందుకు వచ్చి తాము వైసీపీతోనే ఉంటామని స్పష్టం చేశారు. దీంతో జగన్ ఊపిరి పీల్చుకున్నారు. వరసగా ఆళ్ల ఆయోధ్య రామిరెడ్డి, ఆర్ కృష్ణయ్య, పిల్లి సుభాష్ చంద్రబోస్, మేడా రఘునాథరెడ్డిలు జగన్ తోనే తమ ప్రయాణం అని చెప్పేశారు. దీంతో వైసీపీ కి ప్రస్తుతానికి పెను తుపాన్ తప్పినట్లయింది. ఇక గత కొద్ది రోజులుగా మారు మోగుతున్న మరో ఎంపీ పేరు గొల్ల బాబురావు. ఆయన కూడా తాజాగా కీలక ప్రకటన చేశారు. తాను వైఎస్సార్ వల్లే అరంగేట్రం చేశానని%౸%వైఎస్సార్ కుటుంబానికి విధేయుడిగా ఉంటానని ప్రకటించారు. తాను పార్టీ ఎందుకు మారుతాను అని ఎదురు ప్రశ్నించారు. దీంతో వైసీపీలో ఒకింత ప్రశాంతత నెలకొంది. మొత్తానికి వైసీపీ నుంచి ఇద్దరు ఎంపీలు మాత్రమే బయటకు వెళ్లారు. మిగతా తొమ్మిది మంది వైసీపీతోనే ఉంటారు అనే స్పష్టత వచ్చింది. ఈ ప్రకటనతో జగన్ ఫుల్ రిలాక్స్ మూడ్ లో ఉన్నట్లు తెలుస్తోంది. వైసీపీ నుంచి ఎంపీలను లాగాలని చూసిన వారికి తాజా ప్రయత్నం పూర్తి స్థాయి విజయం అయితే లభించలేదు అని అంటున్నారు.

# రేవంత్ రెడ్డి టీంలో సజ్జల ?



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో... ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయింది. ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ప్రకటించి. కాంగ్రెస్పార్టీ అధికారంలోకి రావడం జరిగింది. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ.. తమ ఆరు గ్యారెంటీలను ఎక్కడ అమలు పరచడం లేదు అంటూ గులాబీ పార్టీ నుంచి విమర్శలు వస్తున్నాయి. తెలంగాణ ప్రజల్లో కూడా ఇదే వాదన స్పష్టంగా కనిపిస్తోంది. అయితే తెలంగాణ ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేయాల్సిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం... చీరికల పైన దృష్టి పెట్టింది. ఇప్పటికి పది మంది గులాబీ పార్టీ ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకుంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. అయితే అదే సమయంలో.... జగన్మోహన్ రెడ్డికి సలహాదారులుగా సజ్జల రామకృష్ణ ఉన్నట్లుగానే.... సీఎం రేవంత్ రెడ్డి కి కూడా మరొక వ్యక్తి తయారయ్యారు. ఆయనే వేం నరేందర్ రెడ్డి. వేం నరేందర్ రెడ్డి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆయన మొదట తెలుగుదేశం పార్టీలో కీలక నాయకులుగా ఎదిగారు. ఓటుకు నోటు కేసులో కూడా వేం నరేందర్ రెడ్డి పాత్ర ఉందని అప్పట్లో ప్రచారం జరిగింది. ఇక రేవంత్ రెడ్డి అలాగే వేం నరేందర్ రెడ్డి ఇద్దరు టిడిపి నుంచే మంచి మిత్రులు. ఏం చేసినా ఎక్కడికి వెళ్లినా వీరిద్దరే వెళ్లేవారు. రేవంత్ రెడ్డికి ఎప్పుడు డబ్బు సహాయం కావాలన్నా... వేం నరేందర్ రెడ్డి చూసుకునేవారు. అయితే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే.. సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు.

# ఖబడ్దార్.. అణ్వస్త్ర సిద్ధాంతాన్ని మార్చేస్తాం.. రష్యా సంచలన ప్రకటన



న్యూఢిల్లీ : సంచలన నిర్ణయం తీసుకునే దిశగా రష్యా అడుగులు వేస్తోంది. త్వరలోనే తమ అణ్వస్త్ర సిద్ధాంతాన్ని మార్చేస్తామని రష్యా ప్రభుత్వం అంటోంది. నాటో దేశాలు ఆయుధాలిచ్చి మరీ తమపైకి ఉక్రెయిన్‌ను ఉసిగొల్పుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో అణ్వస్త్ర సిద్ధాంతంలో మార్పులు చేయక తప్పదని రష్యా ఉప విదేశాంగ మంత్రి సెర్గీ ర్యబ్‌కోవ్ ఇటీవలే ప్రకటించారు. అయితే ఎలాంటి మార్పులు చేస్తారనే వివరాలను ఆయన వెల్లడించలేదు. శత్రువులు రష్యాపై అణ్వస్త్ర దాడి చేసినప్పుడు లేదా రష్యా ఉనికికి ప్రమాదం ముంచుకొచ్చినప్పుడు అణ్వస్త్రాలను ప్రయోగించవచ్చు అనేది ప్రస్తుత రష్యా అణ్వస్త్ర సిద్ధాంతం. ఇప్పుడు ఉక్రెయిన్, నాటో దేశాల నుంచి రష్యాకు ముప్పు పొంచి ఉన్నందున.. ఆ సిద్ధాంతంలో మార్పు చేయబోతున్నారు. ఇరుగుపొరుగు దేశాల్లో జరిగే రష్యా వ్యతిరేక సైనిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేలా, వాటికి న్యూక్లియర్ వార్నింగ్ ఇచ్చేలా కొత్త అణ్వస్త్ర సిద్ధాంతం ఉంటుందని తెలుస్తోంది. త్వరలోనే కొత్త అణ్వస్త్ర సిద్ధాంతంపై రష్యా ప్రకటన చేసే అవకాశం ఉందని సమాచారం. మరోవైపు సోమవారం తెల్లవారుజామున ఉక్రెయిన్?పైకి రష్యా వైమానిక దాడులతో విరుచుకుపడింది. ఉక్రెయిన్ రాజధాని కీవ్ సహా పలు కీలక నగరాలపైకి డ్రోన్లు, క్రూయిజ్ మిస్సైళ్లు, బాలిస్టిక్ మిస్సైళ్లను ప్రయోగించింది. ఈ దాడులను ఉక్రెయిన్ ఆర్మీ కూడా ధ్రువీకరించింది. ఈ దాడుల వల్ల కీవ్?లోని హొలోసివ్?స్కీ, సోలోమియాన్?స్కీ జిల్లాల్లో బాగా నష్టం జరిగింది. ఈ దాడుల్లో గాయపడిన వారిని హుటాహుటిన అంబులెన్సులలో ఆస్పత్రులకు తరలించారు. షెవ్?చెంకివ్?స్కీ జిల్లాలో ఒకరు చనిపోయారు. ఈనేపథ్యంలో తమకు అందించిన యుద్ధ విమానాలతో రష్యాలోకి వెళ్లి దాడులు చేసేందుకు అనుమతులివ్వాలని అమెరికా, నాటో దేశాలను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కోరుతున్నారు. ధీటైన జవాబుతోనే రష్యాను కట్టడి చేయొచ్చని ఆయన వాదిస్తున్నారు. అయితే ఈ వాదనతో చాలా నాటోదేశాలు విభేదిస్తున్నట్లు తెలుస్తోంది. తాము అందించిన ఆయుధాలను ఉక్రెయిన్ భూభాగం లోపల మాత్రమే చేయాలని స్పష్టం చేసినట్లు సమాచారం.

# మరోసారి తగ్గిన బంగారం ధర.. తులం ఎంతంటే?



అమరావతి : బంగారం ధర కాస్త శాంతించినట్లు కనిపిస్తోంది. గత రెండు రోజులుగా బంగారం ధరలో పెద్దగా పెరుగదల కనిపించడం లేదు. తాజాగా సోమవారం బంగారం ధరలు కాస్తా తగ్గాయి. దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో బంగారం ధరల్లో పెద్దగా మార్పు కనిపించలేదు. అయితే ఈ ఏడాది భారత్‌లో బంగారం వినియోగం భారీగా పెరిగే అవకాశం ఉందని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ అంచనా వేస్తోంది. ఈ లెక్కన బంగారం ధరలు పెరగడం ఖాయంగా కనిపిస్తోంది. కాబట్టి బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి ఇదే సరైన సమయమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మరి ఈరోజు దేశంలోని పలు ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగరాం ధర రూ. 67,090కాగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 73,180 వద్ద కొనసాగుతోంది. దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 66,940గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 73,030 గా ఉంది. ఇక మరో ప్రధాన నగరం చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 66,940గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 73,000 వద్ద కొనసాగుతోంది. కోల్‌కతా విషయానికొస్తే ఇక్కడ 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 66,940గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 73,030 వద్ద కొనసాగుతోంది.

**తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే..**

హైదరాబాద్‌లో గురువారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 66,940గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 73,030 వద్ద కొనసాగుతోంది. ఇక విజయవాడ విషయానికొస్తే ఇక్కడ కూడా 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 66,940, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 73,030గా ఉంది. విశాఖపట్నంలోనూ 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 66,940కాగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 73,030 వద్ద కొనసాగుతోంది.

**వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..**

వెండి కూడా బంగారం బాటలోనే నడుస్తోంది. సోమవారం దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో వెండి ధరలు కిలోకు రూ. 100ల మేర తగ్గాయి. తాజాగా ఢిల్లీలో కిలో వెండి ధర రూ. 86,900గా ఉండగా.. ముంబయిలో రూ. 86,900, బెంగళూరులో రూ. 84,900 వద్ద కొనసాగుతోంది. ఇక చెన్నై, కేరళ, హైదరాబాద్, విశాఖ, విజయవాడలో కిలో వెండి ధర అత్యధికంగా రూ. 91,900 వద్ద కొనసాగుతోంది.

# బండ రాళ్లకు 'హిల్ గ్యాంగ్' ఆపరేషన్!.. రైల్వే లైన్లలో సరికొత్త ప్రయోగం



విశాఖపట్నం:వర్షాకాలం వచ్చిందంటే చాలు.. తూర్పు కోస్తా రైల్వే అధికారుల గుండెల్లో 'రైళ్లు' పరుగెడతాయి. వీరికి కంటిమీద కునుకు లేకుండా చేస్తాయి. ఈ తూర్పు కోస్తా రైల్వే పరిధిలో కొత్తవలస-కిరండోల్ (కేకే), కొరాపుట్-రాయగడ (కేఆర్) లైన్లున్నాయి. ఈ లైన్లు కొండ ప్రాంతాల మీదుగా వెళ్తాయి. వీటిలో కేకే లైన్ 445 కి.మీలు, కేఆర్ లైన్ 165 కి.మీల మేర రైల్వే లైన్లున్నాయి. భారీ వర్షాలు కురిసినప్పుడల్లా కొండ చరియలు విరిగి పడి ఈ రైల్వే లైన్లపై పడుతుంటాయి. రైలు పట్టాలపై బండరాళు పడడం వల్ల రైళ్ల రాకపోకలకు రోజుల తరబడి అంతరాయం ఏర్పడుతోంది. ఈ లైన్లలో పాసింజర్ రైళ్లకంటే సరకు రవాణా చేసే ఆ గూడ్స్ రైళ్ల రాకపోకలే ఎక్కువగా సాగిస్తుంటాయి. దీంతో ఇటు లైన్లు దెబ్బతినడంతో పాటు అటు రవాణా కూడా నిలిచిపోయి రైల్వేకు భారీగా నష్టం వాటిల్లుతోంది. కొన్ని దశాబ్దాల నుంచి ఈ పరిస్థితి కొనసాగుతోంది. కొన్నాళ్ల క్రితం కేఆర్ లైన్లో 500 చదరపు మీటర్ల మేర భారీగా కొండ చరియలు విరిగిపడ్డాయి. ఫలితంగా నెల రోజుల పాటు ఆ లైన్లో రైళ్ల రాకపోకలు ఆగిపోయాయి. ఈ నేపథ్యంలో తూర్పు కోస్తా రైల్వే అధికారులు దీనికి పరిష్కార మార్గాన్ని ఆలోచించారు. కొంకణ్ రైల్వే, నార్త్ ఫ్రాంటియర్ రైల్వే (ఎన్ఎస్ఆర్) రైల్వేల పరిధిలోనూ ఇలా కొండల మధ్య నుంచి రైల్వే లైన్లున్నాయి. ఆ ప్రాంతాల్లోనూ తరచూ కొండ చరియలు విరిగి పడుతుంటాయి. అక్కడి రైల్వే అధికారులు కొన్నేళ్ల క్రితం కొంతమంది సిబ్బందికి లైన్లపై పడ్డ బండరాళ్లను తొలగించడం, తొలగింపునకు వీలు పడని వాటిని పేల్చడం, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం తదితర అంశాలపై శిక్షణ నిచ్చారు. వీరిని హిల్ గ్యాంగ్ పిలుస్తున్నారు. వీరి సేవలు సత్ఫలితాలనిస్తున్నాయి. దీంతో తూర్పు కోస్తా రైల్వేలోని వాల్తేరు డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరబ్ ప్రసాద్ కేకే, కేఆర్ లైన్లలోనూ హిల్ గ్యాంగ్ను ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. దీనిపై రైల్వే బోర్డుకు లేఖ రాయడంతో అటు నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. దీంతో హిల్ గ్యాంగ్ కోసం తొలివిడతలో 20 మందిని ఎంపిక చేశారు. వీరికి అరుణాచల్ ప్రదేశ్లోని రక్షణ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ ఈ ఏడాది మే నెలలో శిక్షణకు పంపారు. వీరు అక్కడ శిక్షణ పూర్తి చేసుకుని కొన్నాళ్ల క్రితం తిరిగి వచ్చారు.

**విజయవంతంగా మాక్ డ్రిల్..**

అరుణాచల్ ప్రదేశ్లో శిక్షణ నుంచి వచ్చిన ఈ హిల్ గ్యాంగ్ టీమ్ రెండ్రోజుల క్రితం కేకే లైన్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. కొండ చరియలు విరిగి పడినప్పుడు ఎలాంటి చర్యలు చేపడతారో, ముందస్తు జాగ్రత్తలను ఈ మాక్ డ్రిల్లో చూపించారు. ఇంజినీరింగ్, ట్రాక్షన్, యాక్సిడెంట్ రిలీఫ్ విభాగాలకు చెందిన మరో 30 మంది సిబ్బందిని అక్టోబర్లో అరుణాచల్ ప్రదేశ్లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ లో దీనిలో శిక్షణకు పంపించనున్నారు. ఇప్పటికే శిక్షణ పూర్తి చేసుకున్న వారు 20 మంది, త్వరలో శిక్షణకు వెళ్లి వచ్చే వారితో కలిపి ఈ హిల్ గ్యాంగ్లో 50 మంది ఉంటారు. వీరు భవిష్యత్తులో స్థానికంగా మరికొంతమందిని తయారు చేస్తారు. వీరు అరకు, కోరాపుట్ ప్రాంతాల్లో అందుబాటులో ఉంటారు. హిల్ గ్యాంగ్ సభ్యులు అవసరమైనప్పుడు ఈ ఈ ఆపరేషన్ లో పాలు పంచుకుంటారు.

**డ్రోన్ల సాయంతోనూ..**

కొండచరియలు విరిగి పడే ప్రాంతాల్లో పరిస్థితిని అంచనా వేయడానికి హిల్ గ్యాంగ్ సభ్యులు డ్రోన్ల సాయాన్ని కూడా తీసుకుంటారు. కేకే లైన్లోని బొడ్డవర-బొర్రాగుహలు ఘాట్ సెక్షన్లో రెండు వైపుల నుంచి బండరాయి అడ్డంకి కారణంగా ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే దానిని అధిగమించడానికి అరకులో అందుబాటులో ఉన్న రైలుతో శృంగవరపుకోట స్టేషన్లో కొత్త ట్రాక్ మెటీరియల్ రిలీఫ్ రైలును కూడా ప్రవేశపెట్టారు. ఈ రైలులో ప్రొక్లెయిన్లు, కంప్రెషర్లు, న్యూమాటిక్ బ్రేకర్లు ఉంటాయి. దీంతో ట్రాక్లపై పడే బండరళ్లాను పేల్చడానికి, ట్రాక్ నిర్వహణను సులభతరమవుతుంది. కాగా రైల్వే ట్రాక్పై పడిన బండరాళ్లను పేల్చడానికి అవసరమైన పూర్తి స్థాయి కిట్ త్వరలో రానుంది. మరోవైపు అత్యవసర పరిస్థితులను అధిగమించడానికి ప్రత్యేక కోచ్లో వ్యాగన్ కప్లింగ్, బోగీ మెటీరియల్తో ఉన్న హైడ్రాలిక్ రీరైలింగ్ పరికరాలతో కూడిన కొత్త ఫ్లయింగ్ స్క్వాడ్ను కూడా ఇటీవల అరకులో నియమించారు. ఈ లైన్లలో ఉన్న సొరంగాల రెండు చివర్లలో, సొరంగాల లోపల ఎమర్జెన్సీ క్యూనికేషన్ సాకెట్లు ఏర్పాటు చేశారు. పెట్రోలింగ్ చేసే ట్రాక్ మెన్లకు మార్గనిర్దేశం చేసేందుకు టన్నెల్స్ లోని ట్రాలీ, మ్యాన్ రెఫ్యూజ్లకు ఇటీవల రెట్రో రిఫెక్టివ్ ఇండికేటర్ బోర్డులు అందించారు.

## Two held for multiple mobile phone thefts at construction sites in Kandivali

The Kandivali Police in Mumbai nabbed two suspects for their alleged involvement in stealing mobile phones from construction sites. Their arrests come after a recent surge in mobile theft incidents in the Kandivali area, an official said.The duo were identified as Vikram Bhosle and Bunty Surendra Bhosle. Following their arrests, the police recovered several stolen mobile phones.According to the police, during a routine patrolling, a team led by Senior Inspector Dnyaneshwar Ganore, including Deputy Inspector Deepak Patil, Narayan Khade, Jaibhaye, Jogalpure, Navlu, Vairal, Gawli, Mhatre, and Rane, noticed Vikram and Bunty acting suspiciously in Mahaveer Nagar of the area."Upon detaining them and inspecting a bag they were carrying, the police found as many as 30 stolen mobile phones," an official said.Mumbai housing dilemma: To buy or rent? Expert advice insideVikram, originally from Amravati, and Bunty, a resident of Wardha, migrated to Mumbai between March and June in search of employment opportunities. During the day, they engage in drain cleaning or other cleaning jobs, while at night, they targeted construction sites in the suburbs, the official said.It is suspected that they used to steal the mobile phones from sleeping workers and security guards

## India making its own bullet trains that will run at speed of 250 km per hour

India will soon see home-built bullet trains chugging on various routes. Interestingly, India-built bullet trains, work on which has already begun, will be faster than any of the trains which are currently being plied by the Indian Railways.A report by Economic Times quoted a top government official saying that India made bullet train will run at the speed of over 250 kilometres per hour (kmph).The speed of home-built bullet trains in India will be similar to high-speed trains in various parts of the globe which ply at over 250 kmph including the French TGV and the Japanese Shinkansen.

**Where India-made built trains are being built?**

As per the report, the designs are being prepared at the Indian Railways' Integral Coach Factory (ICF) in Chennai."It is being built on the Vande Bharat platform that can already clock a maximum speed of 220 kmph," the official further said.For the unversed, ICF builds the indigenously developed Vande Bharat trains.



**On which routes will India-built bullet trains run?**

The made-in-India bullet trains will ply on the north, south, east corridors that were announced on Sunday (April 14) by Prime Minister Narendra Modi, while releasing the BJP's manifesto for Lok Sabha polls 2024.PM Modi promised three more bullet train corridors in the country and also said that the work on the first corridor, which will connect Ahmedabad to Mumbai, is almost complete, adding that the survey work for three more corridors will begin soon."The new corridors will be using more Indian tech and domestic manufacturing," the report quoted the government official as saying.At present, the bullet trains being built to ply between Gujarat's Ahmedabad to Maharashtra's Mumbai are relying on Japanese technology. The Shinkansen E5 series bullet trains, which India will deploy on this route, can hit 320 kmph.The official further said the focus till now has been on improving the speed of Indian Railways trains."The (proposed) variant Vande Bharat trains can now reach from zero to 100 kmph in 52 seconds while the existing bullet trains do this in 54 seconds," he added.Addressing News18 Rising Bharat Summit 2024 in March, Railways Minister Ashwini Vaishnaw had said that India's first Bullet Train will be ready in 2026, will run in one section from Surat to Bilimora in Gujarat.The Centre is working on the 508-km-long Mumbai-Ahmedabad HSR (highspeed rail) project that will initially cover Surat-Bilimora in Gujarat, and the full stretch is expected to be completed in 2028, he further said.

## Modi 3.0 mega plan for Railways, plans investment of Rs 10-12 lakh crore

Indian Railways is ready with a 100-day plan post-elections 2024. It includes a focus on various passenger-friendly measures, like a 24-hour ticket refund scheme, a comprehensive super App for various railways facilities, three economic corridors and sleeper Vande Bharat trains..The new ticket refund scheme will ensure refunds within 24 hours and will replace the current three days to one-week refund process.Railways will launch a comprehensive 'super App', it will have all railways-related facilities from booking and cancelling tickets to live tracking of trains and for bookings for foods in trains.The 100-day agenda of the new government for Railways also includes, an insurance scheme for all rail passengers called "PM Rail Yatri Bima Yojana".The modernization plan of railways includes an investment of Rs 10 to 12 lakh crore over the next five years for transforming Railways with modern world-class facilities.Vande Bharat trains will be introduced across India in three categories, Vande metro on routes of less than 100 kms, Vande chair car on 100 to 550 kms routes and Vande Sleeper for routes of over 550 kms.Currently, Vande Bharat trains are running on nearly 50 routes across India.The Ahmedabad-Mumbai bullet train will be operationalized by April 2029 and the feasibility study will be done for three



more bullet train projects in North, South and East India.The Railways have planned for three economic corridors spanning over 40,000 kms, with an investment of over Rs 10 lakh crore.Over 1,300 railways stations will be modernized with private participation. The transformed stations will have world-class amenities like shopping malls and airport-like waiting lounges.Metro networks will be expanded in more urban cities. Currently, metro is working or work initiated in 20 urban cities.More high-frequency trains like the RAPID rail are planned, and the one between Delhi and Meerut is partially launched.In a meeting chaired by the cabinet secretary held on Friday, where different ministries and departments of the government presented their 100-day agenda after the formation of the new government.

## 'India will be completely Naxal-free': Amit Shah after 29 Naxals killed in Chhattisgarh

Union home minister Amit Shah on Tuesday congratulated the security forces after 29 Naxals were gunned down in Chhattisgarh's Kanker."Today, a large number of Naxalites have been killed in the operation of security forces in Chhattisgarh.I congratulate all the security personnel who made this operation successful with their bravery and wish for the speedy recovery of the brave policemen who have been injured," the minister wrote on 'X' in Hindi.Shah said that Naxalism has been confined to a small area due to the offensive policy of the government and the efforts of security forces. He said that soon Chhattisgarh and entire India will be completely Naxal-free."Under the leadership of Prime Minister Shri @narendramodi ji, we are determined to free the country from the scourge of Naxalism," Shah said.The gunbattle between the Naxals and security forces took place in a forest near Binagunda village under Chhotebethiya police station area of Kanker. A joint team of the Border Security Force (BSF) and the District Reserve Guard (DRG) was out on an anti-Naxal operation."While the operation was still under progress, the



BSF team came under fire from CPI Maoist cadres, and BSF troops effectively retaliated against them. During the encounter, one BSF personnel sustained bullet injury on his leg and is out of danger after being evacuated," the BSF said in a statement after the encounter.Till now, 68 Naxals have been killed since December 2023 in seperate encounters with security forces in Bastar region, comprising seven districts including Kanker.Voting in the Naxalite-hit Bastar Lok Sabha seat will take place on April 19 in the first phase, while the Kanker constituency, part of the Bastar region, will vote in the second round of general elections on April 26. The counting of votes will take place on June 4.

## "Will Finish Lawrence Bishnoi": Eknath Shinde After Meeting Salman Khan



Maharashtra Chief Minister Eknath Shinde met actor Salman Khan this afternoon days after shots were fired outside the actor's home in Mumbai's Bandra.Security around the actor's home was tightened as the Chief Minister arrived.Mr Khan stepped out to greet the Chief Minister and escorted him into his home, where Mr Shinde met and shook hands with the actor's father, noted screenplay writer Salim Khan, politician Baba Siddiqui and his son Zeeshan."The government is with you, I have told Salman Khan. Both the accused have been arrested. They will be interrogated. We will get to the root of the case. Nobody will be spared. Nobody should targeted this way," Eknath Shinde told reporters outside the actor's home."No gang or gang war will be allowed. We won't allow this to happen. We will finish (Lawrence) Bishnoi," he added.On Sunday at around 5 am, two men came on a bike and fired four rounds outside Bandra's Galaxy Apartments, where the actor lives with his family.The men, who were arrested today, had come with backpacks and wore caps, CCTV cameras installed in the area showed. They were seen firing toward the actor's home. One of the suspects donned a white t-shirt paired with a black jacket and denim pants, while the other was attired in a red t-shirt with denim pants.The two, police sources said, are members of a gang led by notorious gangster Lawrence Bishnoi, who is currently in Tihar Jail for in cases of several high-profile murders, including that of singer-politician Sidhu Moose Wala and Rajput leader and Karni Sena chief Sukhdev Singh Gogamedi.Earlier, the Chief Minister had spoken to the actor over the phone on the day of the incident. He had also spoken with the Mumbai Police Commissioner and suggested increasing the actor's security.Since November 2022, Salman Khan's security has been elevated to Y-Plus over threats from gangsters Lawrence Bishnoi and Goldy Brar. The actor is also authorised to carry a personal firearm and has an armoured vehicle for added protection.

## Election Commission issues notice to BRS chief KCR for derogatory remarks on Congress



Hyderabad: The Election Commission issued a notice to Bharat Rashtra Samithi (BRS) chief and ex-CM K Chandrasekhar Rao for his alleged vulgar, derogatory, objectionable allegations against the Congress Party at a press conference in Rajanna Siricilla district on April 5.Acting on the complaint of G Niranjan, Sr Vice-President, Telangana Pradesh Congress Committee, the ECI said that his remarks were in violation of Model Code of Conduct (MCC) and asked KCR to submit his reply by 11 am on April 18.The panel also stated that if there is no reply in the stipulated time, appropriate action will be taken. It also stated that KCR had been given warnings earlier for his inappropriate use of language in 2019, 2023.The notice further stated that unverified allegation and derogatory remarks made by KCR pose a risk of maligning the image of opposition party/leader and disturb the level playing field in the ongoing election process in the state.On Tuesday, the ECI listed actions taken by them since Model Code of Conduct came into effect on March 16, 2024 to maintain a level playing field between candidates.Telangana will go to polls on May 13 and votes will be counted on June 4.

రాయల్ జర్నలిజం

రాయల్ సినిమా

Dolby ATMOS

రాయల్ స్పోర్ట్స్

# దేవర తరువాత..కొరటాల ప్లాన్ ఏంటి?



రచయితగా కెరియర్ స్టార్ట్ చేసి దర్శకులుగా మారిన వారిలో చాలా మంది స్టార్ మేకర్స్ అవుతారు. అలా టాలీవుడ్ లో స్టార్ డైరెక్టర్ గా గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి కొరటాల శివ. రచయితగా సూపర్ హిట్ సినిమాలకి వర్క్ చేసిన కొరటాల శివ మిర్చి మూవీతో దర్శకుడిగా మారాడు. ఆ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు. తరువాత శ్రీమంతుడు, జనతా గ్యారేజ్, భరత్ అనే నేను చిత్రాలతో బ్యాక్ టూ బ్యాక్ బ్లాక్ బస్టర్ హిట్స్ సొంతం చేసుకున్నారు.ఈ వరుస సక్సెస్ లతో కొరటాల శివ స్టార్ డైరెక్టర్ గా మారిపోయాడు. ప్రతి దర్శకుడిగా ఒక బ్యాడ్ ఫేజ్ వస్తుంది. అలాగే కొరటాల శివకి కూడా మెగాస్టార్ చిరంజీవితో చేసిన ఆచార్య మూవీ బ్యాడ్ ఫేజ్ తీసుకొచ్చింది. ఈ సినిమా కథని ముందుగా మెగాస్టార్ చిరంజీవి కోసమే కొరటాల రాసుకున్నారు. తరువాత రామ్ చరణ్ కూడా ఈ మూవీలోకి వచ్చి చేరాడు. దీంతో అతన్ని పెర్ఫెక్ట్ గా ఎస్టాబ్లిష్ చేయాలని కథలో మార్పులు చేశారు. ఈ ప్రభావం మొత్తం సినిమా మీద ఇంపాక్ట్ క్రియేట్ చేసింది.ఫలితంగా ఆచార్య బిగ్గెస్ట్ డిజాస్టర్ గా మారింది. ఈ సినిమా ఫెయిల్యూర్ ఎఫెక్ట్ అంతా కొరటాల శివ మీదనే పడింది. కొరటాల శివని సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోలింగ్ చేశారు. అయితే జూనియర్ ఎన్టీఆర్ మాత్రం కొరటాల శివ మీద నమ్మకం ఉంచారు. అతని కోసం తారక్ ఏడాది వెయిట్ చేశారు. కొరటాల శివ కూడా హైవోల్టేజ్ యాక్షన్ కథాంశంతో దేవర స్క్రిప్ట్ రెడీ చేసి ఎన్టీఆర్ ని మెప్పించారు.ఈ సినిమా షూటింగ్ కంప్లీట్ చేసుకొని రిలీజ్ కి సిద్ధం అవుతోంది. సెప్టెంబర్ 27న వరల్డ్ వైడ్ గా పాన్ ఇండియా రేంజ్ లో ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. అయితే ఈ సినిమా తర్వాత ప్రాజెక్ట్ ని కొరటాల శివ ఇప్పటికే కన్ఫర్మ్ చేసుకున్నట్లు తెలుస్తోంది. కొరటాల శివ తెరకెక్కించిన జనతా గ్యారేజ్ సినిమాలో మోహన్ లాల్ కీలక పాత్రలో నటించారు.ఆ క్యారెక్టర్ తెలుగులో మోహన్ లాల్ కి మంచి క్రేజ్ తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో కొరటాల శివ రీసెంట్ గా మోహన్ లాల్ ని కలిశారంట. అయితే ఈ సారి మోహన్ లాల్ తనయుడు ప్రణవ్ మోహన్ లాల్ తో కొరటాల శివ మూవీ చేయాలని అనుకుంటున్నారంట. ప్రణవ్ మోహన్ లాల్ జీతూ జోసెఫ్ దర్శకత్వంలో ఆది సినిమాతో హీరోగా మారాడు. ఈ మూవీ సూపర్ హిట్ అయ్యింది. తరువాత ఆదిత్య “ఆది” మోహన్, మరక్కార్, హృదయం సినిమాలలో హీరోగా సక్సెస్ లు అందుకున్నాడు.అతనికి ఇప్పటికే కథ నేరేట్ చేసారంట. స్టోరీ బాగా నచ్చడంతో ప్రణవ్ కూడా మూవీ చేయడానికి ఒకే చెప్పారంట. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మించేందుకు సిద్ధం అయ్యిందని టాక్. ఈ సినిమాని కొరటాల శివ వచ్చే ఏడాది స్టార్ట్ చేస్తారనే ప్రచారం ప్రస్తుతం నడుస్తోంది. మరి ఇందులో వాస్తవం ఎంత అనేది అఫీషియల్ గా ఎనౌన్స్ అయ్యేంత వరకు తెలియదు.

# సరిపోదా శనివారం.. సోమవారం తట్టుకుంటే చాలు..




నేచురల్ స్టార్ నాని సరిపోదా శనివారం సినిమాతో మరో బ్లాక్ బస్టర్ హిట్ ని ఖాతాలో వేసుకునేలానే ఉన్నాడు. మొదటి నాలుగు రోజుల్లోనే ఈ సినిమా 68 కోట్లకి పైగా కలెక్షన్స్ ని వరల్డ్ వైడ్ గా అందుకుంది. మొదటి రోజు కంటే వీకెండ్ మూడు రోజులు కలెక్షన్స్ పెరిగినట్లు తెలుస్తోంది. ఈ కారణంగా నాలుగు రోజుల్లోనే 68కోట్ల మార్క్ ని సరిపోదా శనివారం క్రాస్ చేసింది. ఆదివారం కూడా సినిమాకి భారీ కలెక్షన్స్ వచ్చినట్లు తెలుస్తోంది.ఓవరాల్ బిజినెస్ లో 85 శాతం ఇప్పటికే రికవరీ అయిపోయిందంట. అయితే ఆదివారం రెండు తెలుగు రాష్ట్రాలలో భారీ వర్షాలు కురిశాయి. చాలా ప్రాంతాలు నీటమునిగాయి. వరదల ప్రభావం చిన్న చిన్న పట్టణాలలో కూడా ఉంది. ముఖ్యంగా ఏపీలో కృష్ణానది పరివాహక ప్రాంతాలలో వరదల ఉధృతి ఎక్కువగా ఉంది. ఉమ్మడి, కృష్ణ, గుంటూరు జిల్లాల్లో ఈ తుఫాన్, వరదల ఇంపాక్ట్ సినిమా కలెక్షన్స్ పైన పడిందని తెలుస్తోంది.అలాగే నైజాంలో ఖమ్మం, హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, మహబూబాబాద్ జిల్లాలలో నదులు పొంగి వరద ప్రవాహం జనజీవనాన్ని స్తంభింపజేస్తోంది. ప్రజలు బయటకి రాలేని స్థితి నెలకొంది. లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో ప్రజలు వరదలతో సతమతం అవుతున్నారు. విజయవాడలో అయితే చాలా థియేటర్స్ క్లోజ్ చేసే పరిస్థితి నెలకొంది. ఆదివారం రోజు ఈ ప్రభావం సరిపోదా శనివారం కలెక్షన్స్ పైన పండింది.సోమవారం కూడా ఈ తుఫాన్, వరదల ప్రభావం సరిపోదా శనివారం సినిమా కలెక్షన్స్ పై పడే అవకాశం ఉందనే మాట వినిపిస్తోంది. ఈ ఒక్క రోజు గండం దాటితే మరల ప్రజలు మెల్లగా సినిమాని చూడటానికి థియేటర్స్ కి రావొచ్చని సినీ విశ్లేషకులు అంటున్నారు. అంత వరకు అయితే సరిపోదా శనివారం ఎంతో కొంత హోల్డ్ చేయాల్సి ఉంటుందనే అంటున్నారు. సోమవారం నిలకడగా కలెక్షన్స్ వస్తే తరువాత మరల పుంజుకునే ఛాన్స్ ఉందని భావిస్తున్నారు.మరి ఈ తుఫాన్ ఎఫెక్ట్ ని సరిపోదా శనివారం ఎంత వరకు తట్టుకొని నిలబడుతుంది అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. గతంలో మెగాస్టార్ చిరంజీవి జగదేకవీరుడు అతిలోకసుందరి సినిమా రిలీజ్ సమయంలో ఆంధ్రప్రదేశ్ లో తుఫాన్ ప్రభావం, వరదల బీభత్సం ఉంది. ఆ ఇంపాక్ట్ ని తట్టుకొని సినిమా నిలబడి భారీ కలెక్షన్స్ అందుకుంది. ఇప్పుడు అలాంటి సిచువేషన్ నాని సరిపోదా శనివారం సినిమాకి కూడా వచ్చింది. మరి ఈ తుఫాన్ ప్రభావాన్ని తట్టుకొని సరిపోదా శనివారం ఎంత వరకు గండాన్ని దాటుతుంది అనేది వేచి చూడాలి.

# సెన్సార్ తీరుపై కంగన అవేదన!



కంగనా రనౌత్ స్వీయా దర్శకత్వంలో నిర్మించిన ఎమర్జెన్సీ మరోసారి వాయిదా పడింది. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన చిత్రం తాజాగా మరోసారి వాయిదా పర్వాన్ని కొనసాగిస్తుంది. మళ్లీ రిలీజ్ ఎప్పుడన్నది కంగన రివీల్ చేస్తే తప్ప క్లారిటీ రాదు. సినిమా కి సెన్సార్ బోర్డ్ అభ్యంతరం వ్యక్తం చేసిన నేపథ్యంలో వాయిదా పడినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కంగన సెన్సార్ తీరుపై అసహనం వ్యక్తం చేసింది.నా సినిమాపై కూడా ఎమర్జెన్సీ విధించారు. ఇది విచారకరమైన పరిస్థితి. తీవ్ర నిరాశకు గురయ్యాను. దేశంలో చట్టం ఎలా ఉందంటే? ఓటీటీ రిలీజ్ కి ఎలాంటి సెన్సార్ ఉండదు. హింస, అశ్లీలతను ప్రదర్శిం చవచ్చు. రాజకీయంగా పలుకుబడి ఉంటే? నిజ జీవిత సంఘటనలు కూడా వక్రీకరించి సినిమాలు తీయోచ్చు. ఓటీటీల్లో అంత స్వేచ్ఛ ఉంటుంది. కానీ ఆ స్వేచ్ఛ మాలాంటి వాళ్లకు కోంచెం కూడా ఉండదు.అందుకే భారతదేశ సమగ్రత, ఐక్యత చుట్టూ తిరిగే చిత్రాలను తీయడానికి మనలో కొంత మందికి మాత్రమే సెన్సార్ షిప్ ఉంది. ఇది అన్యాయం. నేను ఆత్మగౌరవంతో ఈ చిత్రాన్ని నిర్మించాను. సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వకపోతే కోర్టు పోరాటానికి వెనుకాడను అని హెచ్చరించారు. మొత్తానికి కంగనకి సెన్సార్ నుంచి కూడా షాక్ తగిలింది.ఇప్పటికే చిత్రాన్ని తెలంగాణ సహా పలు రాష్ట్రాలు నిషేధించాలనే అంశాన్ని తెరపైకి తెచ్చిన సంగతి తెలిసిందే. సినిమాలో పాత్రల్ని తప్పుగా చూపిస్తే ఊరుకోమంటూ హెచ్చరికలు ఎదుర్కుంది. మరికొంత మంది అత్యాచారం చేసి చంపేస్తానని బెదిరించిన సంగతి తెలిసిందే.

# మోక్షజ్ఞ ఎంట్రీ.. బాలకృష్ణ ఏమన్నారంటే..



నందమూరి బాలకృష్ణ వారసుడు మోక్షజ్ఞ హీరోగా గ్రాండ్ ఎంట్రీ ఇవ్వబోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే నటనలో శిక్షణ తీసుకోవడంతో పాటు హీరోయిక్ లుక్ లోకి తనని తాను ట్రాన్స్ ఫర్మేషన్ చేసుకుంటున్నాడు. ఫ్యాన్స్ అయితే మోక్షజ్ఞ అరంగేట్రం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడు. వారసుడి డెబ్యూ సినిమా కోసం బాలకృష్ణ కూడా చాలా మంది దర్శకులతో సంప్రదింపులు జరిపినట్లు టాక్ వినిపించింది.ఇదిలా ఉంటే మోక్షజ్ఞ ఎంట్రీ ముహూర్తం ఖరారైందని ఇప్పటికే ప్రచారం జరుగుతోంది. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో మోక్షజ్ఞ సూపర్ హీరో కథతో హీరోగా ఎంట్రీ ఇవ్వబోతున్నాడు అంటూ ఊహాగానాలు వినిపిస్తున్నాయి. SLV సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మించబోతున్నాడంటూ కొద్ది రోజులుగా ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోంది. సెప్టెంబర్ 6న ఈ సినిమా రామకృష్ణ స్టూడియోస్ లో లాంచ్ కాబోతున్నట్లు టాక్ నడుస్తోంది. అయితే దీనిపై అఫీషియల్ కన్ఫర్మేషన్ అయితే ఇంకా రాలేదు.ఇక మోక్షజ్ఞ ఎంట్రీ గురించి తాజాగా బాలకృష్ణ ఓ ఛానల్ ఇంటర్వ్యూలో క్లారిటీ ఇచ్చాడు. మోక్షజ్ఞ ఎంట్రీకి సంబందించిన మూవీ ప్రీప్రొడక్షన్ వర్క్ జరుగుతోందని, మూడు నెలల్లో షూటింగ్ కూడా మొదలు కాబోతోందని బాలయ్య చెప్పుకొచ్చారు. త్వరలోనే సినిమాపై అఫీషియల్ ప్రకటన వస్తుందని అన్నారు. మోక్షజ్ఞ మీద ఫ్యాన్స్ లో చాలా అంచనాలు ఉన్నాయి. మొదటి సినిమా రిలీజ్ కాకుండానే స్టార్ గా మారిపోయాడు.వాడి లైన్ అప్ లో ఐదారు స్క్రిప్ట్ లు సిద్ధంగా ఉన్నాయి. మోక్షజ్ఞ లాంచింగ్ పై నాకు ఎలాంటి టెన్షన్ లేదు.. అని బాలకృష్ణ ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. బాలయ్య 50 ఏళ్ళ నటప్రస్థానం సందర్భంగా ప్రముఖ ఛానల్ ఇంటర్వ్యూ చేసింది. ఈ సందర్భంగా బాలకృష్ణ చాలా అంశాలపై క్లారిటీ ఇచ్చారు. అలాగే మోక్షజ్ఞ హీరోగా ఎంట్రీ ఇవ్వబోయే సినిమాపై కూడా స్పష్టత ఇచ్చారు.అభిమాన్యుడి క్యారెక్టర్ స్ఫూర్తితో మోక్షజ్ఞ కోసం ప్రశాంత్ వర్మ కథని సిద్ధం చేసాడంట. అదిరిపోయే రేంజ్ లో ఈ మూవీ కథాంశం కూడా ఉంటుందని టాక్ వినిపిస్తోంది. ప్రశాంత్ వర్మ సూపర్ హీరో ఫ్రాంచైజ్ లో భాగంగానే ఈ చిత్రం సిద్ధం అవ్వబోతోందనే ప్రచారం నడుస్తోంది. మోక్షజ్ఞకి హీరోయిన్ గా ఎవరిని ఎంపిక చేయబోతున్నారు అనేది కూడా ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# ఆ ముగ్గురి కంటే రూట్ ముందున్నాడు: ఆకాశ్ చోప్రా



ఇంగ్లండ్ ఆటగాడు జో రూట్ అత్యుత్తమ టెస్ట్ బ్యాటర్ అని భారత మాజీ ఓపెనర్, వ్యాఖ్యాత ఆకాశ్ చోప్రా అన్నాడు. ప్రస్తుత క్రికెట్ ఫ్యాబ్4గా విరాట్ కోహ్లీ, కేన్ విలియమ్సన్, స్టీవ్ స్మిత్, జో రూట్ అని చెబుతుంటారు.కాగా ఇటీవల కాలంలో టెస్టుల్లో చెలరేగిపోతున్న రూట్ ఈ ముగ్గురికంటే ముందున్నాడు అని ఆకాశ్ అన్నాడు. ఈ సాధారణమైన బ్యాటింగ్ వల్లే రూట్ ప్రస్తుతతరంలో అత్యుత్తమ బ్యాటర్గా నిలిచాడేమో అని అభిప్రాయం వ్యక్తంచేశాడు ఆకాశ్ చోప్రా.‘రూట్ అద్భుత ప్రదర్శన చేయగల ఆటగాడు. శ్రీలంక పై రెండో టెస్ట్లో సెంచరీ సాధించి.. అత్యధిక శతకాల జాబితాలో 10వ స్థానానికి చేరాడు. ఇదే దూకుడు ప్రదర్శిస్తే అత్యధిక సెంచరీల రికార్డుని బద్దలు కొడతాడనడంలో అనుమానమే లేదు. ఈ సాధారణమైన బ్యాటింగ్ వల్లే రూట్ ఈ తరంలో అత్యుత్తమ బ్యాటర్గా నిలిచాడేమో! టెస్ట్ల్లో 34 సెంచరీలు నమోదుచేసిన రూట్ ఫ్యాబులస్ (ఫ్యాబ్ 4) క్రికెటర్ల కంటే కొంచెం ముందున్నాడు అనిపిస్తుంది. ఈ ఆధునిక క్రికెట్ యుగంలో రూట్ తన సత్తా చాటుతూ అత్యుత్తమ బ్యాటర్గా నిలుస్తున్నాడు. అర్ధ సెంచరీల పరంగా రూట్ ముందున్నప్పటికీ శతకాల పరంగా నలుగురూ సమానంగా ఉన్నారు.నా పరిశీలన ప్రకారం.. రూట్ అత్యధిక టెస్ట్ మ్యాచ్లు ఆడాడు. 145 టెస్ట్ల్లో 34 సెంచరీలు నమోదు చేశాడు. అలాగే, కోహ్లి 113 టెస్ట్ల్లో 29 శతకాలు, విలియమ్సన్ 100 టెస్ట్ల్లో 32 శతకాలు, స్మిత్ 109 టెస్ట్ల్లో 32 శతకాలు చేశారు. ఈ నలుగురూ స్వదేశంలో అద్భుతమైన టెస్ట్ స్కోర్లు సాధించారు. అందులోనూ కేన్ విలియమ్సన్ మిగితావారిని మించిపోయాడు. గత కొన్నేళ్లుగా కఠినమైన పిచ్లపై ఆడుతున్నప్పటికీ భారత్లో కోహ్లి 14 శతకాలు సహా 4,144 పరుగులు చేశాడు’ అని ఆకాశ్ చోప్రా వివరించాడు.

# ఐసీసీ ఛైర్మన్‌గా జైషా.. మరి ఏసీసీ చీఫ్ ఎవరు..?



బీసీసీఐ కార్యదర్శి జైషా అంతర్జాతీయ క్రికెట్ మండలి ఛైర్మన్గా నియమితులైన విషయం తెలిసిందే. దీంతో ఇప్పుడు బీసీసీఐ కార్యదర్శిగా ఎవరిని నియమించాలనే చర్చ జరుగుతోంది.మరోవైపు ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఛైర్మన్గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న షా స్థానంలో కొత్తగా ఎవరు వస్తారన్నది కూడా ఆసక్తికరంగా మారింది. ఐసీసీ ఛైర్మన్గా నియమితులైన జైషా ఈ రెండు బాధ్యతల నుంచి వైదొలగాల్సి ఉంటుంది.ఏసీసీ ఛైర్మన్ రేసులో పాక్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ మోసిన్ నఖ్వీ ముందున్నారు. ఆయనే ఈ పదవిలో నియమితులయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు సమాచారం. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెల్లడికానున్నట్లు వార్తలు వస్తున్నాయి. “ఏసీసీ ఈ ఏడాది చివర్లో భేటీ కానుంది. ఆ సమయంలో నఖ్వీని తదుపరి అధ్యక్షుడిగా ఎన్నుకునే అవకాశాలు ఉన్నాయి. అతడు ఆ పదవిలో రెండేళ్లపాటు కొనసాగనున్నారు” అని పీటీఐ వార్తా సంస్థ తన నివేదికలో పేర్కొంది.ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఛైర్మన్గా జైషా పలు కీలక నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. జైషా హయాంలోనే పాకిస్థాన్లో జరగాల్సిన ఆసియా కప్ను హైబ్రిడ్ మోడల్లో నిర్వహించారు. భారత ఆటగాళ్లు పాక్కు రారని తేల్చి చెప్పి.. టీమ్ ఇండియా ఆడాల్సిన మ్యాచ్లను శ్రీలంకకు తరలించిన విషయం తెలిసిందే.ఇక ఐసీసీ కొత్త ఛైర్మన్గా జై షా ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. బీసీసీఐ కార్యదర్శిగా ఉన్న ఆయన.. డిసెంబర్ 1 నుంచి ఛైర్మన్గా కొత్త బాధ్యతలు స్వీకరించనున్నారు. రెండేళ్లపాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. ఐసీసీ ఛైర్మన్గా ఎన్నికైన అతిపిన్న వయస్కుడిగా జై షా(35) గుర్తింపు దక్కించుకున్నారు. చివరగా భారత్ నుంచి శశాంక్ మనోహర్ 2015-20 మధ్య ఈ పదవిలో ఉన్నారు. మరోవైపు జైషా స్థానంలో.. కార్యదర్శిగా కొత్తవారిని నియమించేందుకు బీసీసీఐ అన్వేషణ ప్రారంభించింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com

3.9.24...pmd 8 9/2/2024, 9:13 PM